K. YUGANDHAR SHETTY
Cell: 9848823838
7207047149
VASAVI EXPRESS
INTERNATIONAL COURIERS & LOGISTICS
E-mail: yuga792@gmail.com
# 7-1-81/8, Daram Karam Road, Beside GHMC Ground, Ameerpet, Hyderabad - 500016, T.S., INDIA

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRNAKA

సంపుటి: 3 సంచిక: 202, పేజీలు - 09
శుక్రవారం, అక్టోబర్ 20, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణలో ముఖాముఖి పోరు

## - కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్న బీఆర్ఎస్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికల ఫైట్ ఎవరి మధ్య అన్నది తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికల నుంచి జాతీయ పార్టీ సైడ్ అయిపోయినట్లేనన్న అభిప్రాయం అంతకంతకూ పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా ఇప్పటికే బీజేపీలో ఉలుకుపలుకు లేదు. 119 నియోజకవర్గాలకు అభ్యర్థులు ఉన్నారని చెబుతూ వస్తున్న కమలం పార్టీ నేతలు, ఇప్పటి వరకు ఒక్క నియోజకవర్గానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి ఏంటో సొంత పార్టీ నేతలకు అర్థం కావడం లేదు. అదిగో జాబితా, ఇదిగో జాబితా అంటున్నారే తప్పా క్లారిటీ మాత్రం రాష్ట్ర నాయకత్వం ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ అందరి కంటే ముందుగానే ప్రకటిస్తే, కాంగ్రెస్ 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మేనిఫెస్టోల విషయంలోను కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ప్రకటించాయి.

### కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటాపోటీ

తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటాపోటీ ఉండే అవకాశం ఉందని సర్వే సంస్థలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ అంశం జనాల్లోకి వెళ్లిపోయింది. ప్రజలు కూడా కమలం పార్టీ గురించి మాట్లాడటం తగ్గించేశారు. తెలంగాణ బిజెపిలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోవడం, కీలక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ ఉందని ఓటర్లు అంచనాకు వచ్చేశారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ వ్యవహారాలను కట్టడి చేసే విధంగా ఎప్పటికప్పుడు వ్యూహాలు రచిస్తున్నారు. పార్టీని రేసులోకి తీసుకువెళ్లడంలోసక్సెస్ అయ్యారు. బిజెపిలో ఈ తరహా ఏకాభిప్రాయం కనిపించడం లేదు. అధికార పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతుండటంతో కాంగ్రెస్ పార్టీ నేతలు రెట్టించిన ఉత్సాహంలో పని చేస్తున్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్‌లు కాంగ్రెస్‌లోకి రావడం, బీఆర్ఎస్ పార్టీకి మైనస్‌గా మారింది. తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకంతోనే నేతలు చేరుతున్నారన్న విశ్లేషణలు ఊపందుకున్నాయి.

### బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అంటూ జరిగిన ప్రచారంతో మైనస్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు

6లో

# నేను వదిలేద్దామనుకున్నా.. అది వదిలి వెళ్లడం లేదు

## - సీఎం పదవిపై గెహ్లాట్ కామెంట్స్

- నవంబరు 25 రాజస్థాన్‌లో శాసనసభ ఎన్నికల పోలింగ్
- వరుసగా రెండోసారి అధికారం కోసం కాంగ్రెస్ ప్రయత్నం
- రెండు పార్టీలకు తలనొప్పిగా మారిన ఆధిపత్య పోరు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తాను ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాలనుకున్నా, ఆ పదవి నన్ను వదిలిపెట్టి వెళ్లడం లేదని రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్ అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలో ఏదో ప్రత్యేకత ఉంది కాబట్టే రాష్ట్రానికి నాయకత్వం వహించడానికి పార్టీ హైకమాండ్ తనకు మూడుసార్లు అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. అయితే, హైకమాండ్ తీసుకునే ఏ నిర్ణయమైనా అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందన్న గెహ్లాట్ పరోక్షంగా యువనేత సచిన్ పైలట్‌కు చురకలంటించారు. సీఎం పదవి కోసం గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. మూడేళ్ల కిందట సచిన్ తన వర్గం ఎమ్మెల్యేలతో క్యాంపు

6లో



# చంద్రబాబు పాలనంతా కుంభకోణాలమయం

## - ఎమ్మిగనూరులో విరుచుకుపడ్డ జగన్

- ఏపీలో అప్పుడు జరగని అభివృద్ధి ఇప్పుడు జరుగుతోందని వెల్లడి
- రాష్ట్రం మారలేదు, బడ్జెట్ మారలేదు, మారిందల్లా ముఖ్యమంత్రి మాత్రమే
- గతంలో గజదొంగల ముఠా దోచుకునే కార్యక్రమం జరిగిందని విమర్శలు
- కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు సభలో గత ప్రభుత్వంపై జగన్ విసుర్లు




**కర్నూల్ (ప్రశ్న న్యూస్)** చంద్రబాబు పాలన మొత్తం అవినీతి కుంభకోణాల మయం అని విరుచుకుపడ్డారు సీఎం జగన్. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జగనన్న చేదోడు నిధుల విడుదల కార్యక్రమంలో జగన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబుపై తీవ్ర విమర్శలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి ఫైబర్ గ్రిడ్, అమరావతి, విద్యుత్ కొనుగోలు అన్నింటిలో కూడా అడ్డగోలుగా దోచేశారని ఆరోపించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కుప్పం నియోజకవర్గానికి కూడా న్యాయం చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. వాళ్లు కూడా చంద్రబాబు మావాడు అని చెప్పుకోవడం లేదని ఎద్దేవా చేశారు. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు

6లో

# అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు

## - నడ్డా నివాసంలో తెలంగాణ నేతల కీలక భేటీ

**న్యూఢిల్లీ / హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీలు అభ్యర్థుల ఎంపికపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. అధికార పార్టీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటిస్తే, కాంగ్రెస్ పార్టీ 55 నియోజకవర్గాలకు పేర్లు ప్రకటించింది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు, అభ్యర్థుల ఎంపికపై కాషాయ పార్టీ అధిష్ఠానం గురువారం తెలంగాణ నేతలతో భేటీ అయింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్, ఓబీసీ

6లో

# వంద జన్మలెత్తినా సాధించలేరు

## - రాహుల్‌కు కేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మూడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికార బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ విమర్శలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఘాటుగా కౌంటర్లు ఇస్తున్నారు. తెలంగాణ జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. 'రాహుల్ జీ.. దేశానికే టీచింగ్ పాయింట్ తెలంగాణ. మంథని దాకా వెళ్లారు పక్కనే కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద కాళేశ్వరం ఎత్తిపోతల

6లో

### చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ నిరాకరణ

- రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు

6లో




### జర్నలిస్టులకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్

- జర్నలిస్టులు సహా 12 విభాగాల ఉద్యోగులకు బ్యాలెట్ ఓటు

6లో






# తెలంగాణతో మాకు ప్రత్యేక బంధం

- దేశంలో అత్యధికంగా అవినీతి తెలంగాణలోనే ఉంది
- కేసీఆర్ కుటుంబం తెలంగాణ సంపద దోచుకుంటుంది
- పదేళ్లు గడిచినా తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరలేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఫైర్
- తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వ్యాఖ్య

**మంథని (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాబోయే ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరగబోతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ వస్తే తనకు సంతోషంగా ఉంటుందని, రాష్ట్రంతో తనకున్న బంధం రాజకీయ సంబంధం కాదని చెప్పారు. మంథని బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయంగా పార్టీకి నష్టమని తెలిసినా, కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని అన్నారు. ఒక కుటుంబంతో ఉండే అనుబంధం తనకు తెలంగాణతో ఉందన్న రాహుల్, నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీలకు తెలంగాణతో మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు.

### కింగ్ 'కేసీఆర్'

తెలంగాణ సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిలా కాకుండా రాజులా వ్యవహరిస్తున్నారని రాహుల్ విమర్శించారు. రాష్ట్రంలో ముఖ్య శాఖలన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ఏ ఒక్క హామీనైనా నెరవేర్చారా అంటూ ప్రశ్నించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎంతమందికి ఇచ్చారని, రూ.లక్ష రుణ మాఫీ ఎంతమందికి చేశారో ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. భూస్వాములు, ధనవంతులకు మేలు చేసేందుకే రైతు బంధు తెచ్చారని ధ్వజమెత్తారు. 'ధరణి' పేరుతో భూములు కంప్యూటరైజ్ చేస్తున్నామని చెప్పి పేదల భూములను లాక్కున్నారని రాహుల్ ఆరోపించారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టులోనే రూ.లక్ష కోట్లు దోచుకున్నారని, ప్రాజెక్టులతో కేసీఆర్, గుత్తేదారులకే ప్రయోజనం కలిగిందని మండిపడ్డారు.

### కేసీఆర్ లానే మోదీ కూడా

సీఎం కేసీఆర్ లానే ప్రధాని మోదీ కూడా అబద్ధాలు చెప్పి గెలిచారని రాహుల్ గాంధీ ఆరోపించారు. పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పారని, మరి అలా వేశారా.? అని ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారని, మరి

6లో

# బీఆర్ఎస్‌కు టెన్షన్, ఎన్నికల బరిలో టీఆర్ఎస్

## - సింబల్ కేటాయించిన ఈసీ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు పేర్ల టెన్షన్ తప్పడం లేదు. బీఆర్ఎస్ పేరును పోలి ఉన్న టీఆర్ఎస్ పార్టీ కలవరపెడుతోంది. గతంలో కారు గుర్తును పోలిన గుర్తులను వివిధ పార్టీలకు ఈసీ కేటాయించడం బీఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన కలిగించింది. గతంలో హుజూరాబాద్, మునుగోడు

# ఏపీలో ఈ - చలానా స్కామ్

## - రూ.36.52 కోట్లు దుర్వినియోగం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పోలీస్ శాఖలో జరిగిన ఈ - చలానా కుంభకోణంలో మొత్తం రూ.36.52 కోట్లు దుర్వినియోగమైనట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ స్కామ్ పై గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు వివరాలు వెల్లడించారు. కొమ్మిరెడ్డి అవినాష్ కు చెందిన రేజర్ పీఈ ఖాతాకు డబ్బంతా మళ్లించారని, దీంతో పీఈ ఖాతా నుంచి నగదు డీజీ ఖాతాకు జమ కాలేదన్నారు. ఈ విషయాన్ని సెప్టెంబరులో తిరుపతి యూనిట్ లో గుర్తించామని తెలిపారు.

6లో

ప్రజాప్రశ్న

హైదరాబాద్, శుక్రవారం 20,అక్టోబర్, 2023

# బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మహముత్తారం మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజక వర్గం మల్హార్ మండలం దుబ్బపేట గ్రామంలో జరిగిన లంబాడీల సంప్రదాయ తీజ్ ఉత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఉత్సవాలకు హజరైన ఆయనకు దుబ్బపేట గ్రామపెద్దలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా లంబాడీ యువతులతో కలిసి ఆయన నృత్యాలు చేశారు. అనంతరం లంబాడీల ఆరాధ్యదైవాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

# సింగరేణి కార్మికులతో రాహుల్ గాంధీ సమావేశం



మంథని (ప్రశ్న న్యూస్ ) తెలంగాణలోని సింగరేణి బొగ్గు గనుల (ఎస్‌సీసీఎల్) ఉద్యోగులతో కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్%అ% గాంధీ సింగరేణిలోని కార్మికులతో సమావేశమైనారు ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మికుల సమస్యలను విని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చినారు కెసిఆర్ పాలనలో కార్మికులకు ఇస్తానన్నా హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని . సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తానని నరేంద్ర మోడీ అన్నారు కార్మికులకు బోనస్ లు కూడా ఇవ్వని ఈ ప్రభుత్వం మీ ఎలక్షన్ కూడా పెట్టకుండా జాప్యం చేస్తున్నారు రాబోయే ఎలక్షన్ లో మీ విలువైన ఓటును ఆలోచన చేసి వేయాలని కార్మికుల ను ఉద్దేశించి రాహుల్ గాంధీ అన్నారు వారి వెంట ఈ ప్రాంత ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు

# కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖాజాగూడ సాయి ఐశ్వర్య లేఔట్ లోని శ్రీ ముత్యాలమ్మ వారి దేవాలయంలో కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం 5వ రోజు సందర్భంగా అమ్మ వారు శ్రీ మహా చండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు స్థానికులు,భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సాయిబాబా మాట్లాడుతూ ప్రతి ఏడాది నిర్వహించే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దసరా పండుగ సందర్భంగా ఈసారి కూడా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన ఆకాంక్షించారు.

# శిల్పారామంలో దసరా ఉత్సవాలు



శేరిలింగంపల్లి (ప్రజా ప్రశ్న) మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న అల్ ఇండియా సారీ మేళ, బతుకమ్మ,దసరా ఉత్సవాలు చాల సందడిగా సాగుతున్నాయి. గురువారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి. డాక్టర్ రమాదేవి శిష్య బృందం కూచిపూడి నృత్యంలో గేమ్ గణపతిమ్, దేవా దేవం భజే, మామవుతూ శ్రీ సరస్వతి, భజరే గోపాలం,తరంగం అంశాలను ప్రదర్శించారు. సంధ్య రాజు శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. ఝమ్ ఝమ్, రామాయణ శబ్దం,తిల్లాన మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

# వర్గీకరణ సాధన కోసం అంతిమ పోరాటం..!!

## అక్టోబర్ 26న కొత్తగూడెంలో మాదిగల విశ్వరూప రథయాత్ర విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి..ఏపూరి పిలుపు



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి మాదిగ ఉపకులాలు అంతిమ పోరాటానికి సిద్ధం కావాలని జూలూరుపాడు మండల కేంద్రంలో ఏవిఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరావు మాదిగ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నాయకులు. మాట్లాడుతూ వర్గీకరణ జరగకపోవడం రాజకీయ పార్టీల వైపల్యమేనని గుర్తు చేశారు. బిజెపి గతంలో ఇచ్చిన హామీని ఆచరణ అమలు కోసం నవంబర్ లో జరిగే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని ఈ సభకు మాదిగలందరూ రాజకీయాలకు అతీతంగా రాజధానికి లక్షలాదిగా తరలించడానికి ప్రతి ఒక్క నాయకుడు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మాదిగలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోనే జూలూరుపాడు మండల నూతన కమిటీని ఎన్నిక చేశారు, జూలూరుపాడు మండల అధ్యక్షుడుగా మంద సురేష్, మండల ఉపాధ్యక్షుడిగా గార్లపాటి. గోపాల్, అధికార ప్రతినిధిగా ఇడుపుల సాంబ, మండల ప్రధాన కార్యదర్శులుగా మిరియాల కిరణ్, నల్లగట్ల రాము, సహాయ కార్యదర్శిగా ఉబ్బపల్లి రాము ఎన్నిక అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోతురాజు నాగరాజు, కోట కుమార్, మోదుగు ఆదాం, మాజీ మండల అధ్యక్షులు చాపలమడుగు నరసింహారావు, మోదుగు సుగుణరావు మంద బాబు, తంబర్ల పుల్లారావు, ఇడుపుల రాజు, ఉద్యమ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా స్ట్రాంగ్ రూంలు

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



జగిత్యాల(ప్రశ్న న్యూస్)శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో స్ట్రాంగ్ రూం లను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజున జగిత్యాల నియోజక వర్గం నకు సంబంధించిన వి.ఆర్.కే. కళాశాలలో ప్రతిపాదిత ఓట్ల లెక్కింపు కేంద్రం, మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, ధర్మపురి నియోజక వర్గము నకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్ట్రాంగ్ రూంలలో అవసరమైన పనులు చేపట్టాలని, స్ట్రాంగ్ రూం ల ముందు సిసి కెమెరాలు, విద్యుత్ లైట్స్, తదితర ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అవసరమైన బారి కేడింగ్ చేయించాలని అన్నారు. స్ట్రాంగ్ రూం లకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, పోలీసు, రెవిన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల చూపు బిజెపి వైపు

## మహిళా సంక్షేమమే బిజెపి లక్ష్యం



జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ 35 వార్డు మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ. పలువురు మహిళలు పెంట శారద, గంట నీలిమ, వెల్ది లత, భోగ విజయ, మొదలగు 20 మంది మహిళలు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డాక్టర్ భోగ శ్రావణి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కమల నిలయంలో పార్టీ లోకి చేరారు.వారిని భోగ శ్రావణి కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా భోగ శ్రావణి మాట్లాడుతూ మహిళల అభివృద్ధియే బిజెపి లక్ష్యమని చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన మొట్టమొదటి ప్రభుత్వం బీజేపీ మోడీ ప్రభుత్వం అని కొనియాడారు.ఉజ్వల గ్యాస్ సిలిండర్ ద్వారా పేద మధ్యతరగతి మహిళలకి సబ్సిడీ అందిస్తున్నామని తెలియజేశారు. ముద్ర లోన్ ద్వారా చిన్న మధ్యతరగతి,కుటీర పరిశ్రమలకు,మహిళలకి తోడ్పాటు అందిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొలన్ హన్మంత్‌రెడ్డి గెలుపుకు కృషి చేస్తాం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి గెలుపు కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామని టికెట్ ఆశించిన పలువురు సీనియర్ నాయకులు హామీ ఇచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి గురువారం కుత్బుల్లాపూర్ టికెట్ ఆశించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతిరెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డిలు, జ్యోత్స్నా శివారెడ్డి, సుమిత్రా జీవేందర్ రెడ్డిలను కలిసి ఎన్నికల ప్రణాళికలు, ప్రచార కార్యక్రమాలు, చేపట్టాల్సిన వ్యూహాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి, పున్నారెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి , సుమిత్రా జీవేందర్ రెడ్డిలు కొలన్ హన్మంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపే ధ్యేయంగా కార్యకర్తలతో కలిసి పనిచేస్తామని, తమ పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని, ఆయన గెలుపు కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తాము శిరసావహిస్తామని, నియోజకవర్గంలో పార్టీ ప్రచార కార్యక్రమాలకు, ప్రణాళికలు చేపడుతామని స్పష్టం చేశారు.

# బతుకమ్మ వేడుకలతో దద్దరిల్లిన తెలంగాణ సెక్రటేరియట్





సెక్రటేరియట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంలో బతుకమ్మ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో సచివాలయంలో పనిచేసే మహిళా ఉద్యోగులందరు అధిక సంఖ్యలో పాల్గోని ఆడి పాడి సందడి చేసారు. బతుకమ్మ వేడుకల సందర్బంగా సచివాలయ ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ అట అనంతరం సచివాలయ ఉద్యోగుల సంఘం తరపున మహిళలకు బహుమతులు అందచేసారు.

# దళితులు కాని వారికి దళిత బంధు

## దళిత బంధు మాకెందుకు ఇయ్యలే నిజమైన దళితులు

## సర్పంచి ఇంటికి దళిత బంధు మిగతా వారికి సున్నా

ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం రేకులపల్లి గ్రామంలో సర్పంచ్ గల్లాడి రాజేందర్ ఆయన క్రిస్టియన్ అయితే దళిత బంధ వచ్చిందని తెలిసి మేము దళితులమంటూ దరఖాస్తు చేసుకుని మంజూరు చేయించుకున్న సర్పంచ్ రాజేందర్ ను ధర్పల్లి ఎమ్మార్వో ముందట నిలదీశారు. ఎమ్మెల్యే చేసే మంచి పనుల్లో మీలాంటివారు ఇలా తూట్లు పొడుస్తుంటే ఎలా ? అని రేకులపల్లి దళితులు సర్పంచి ని నిలదీశారు. రేకులపల్లి సర్పంచ్ తన ఫ్యామిలీకి మాత్రమే దళిత బంద్ తెప్పించుకుని మిగతా వారికి సున్నా చూయించాడు గట్టిగా అడిగేసరికి అందరికీ వస్తాయి ఇప్పిస్తాను అంటూ అంటున్నారు. అయితే గ్రామస్తులు వచ్చిన ఆరు దళిత బంధు స్కీమ్లో ఏవైతే తీసుకున్నారు అవన్నీ దళిత సంఘం రేకులపల్లి వారికి చెందినవిగా రాసి ఇవ్వాలి లేదా క్యాన్సిల్ చేయాలంటూ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇచ్చారు.నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల రేకులపల్లి దళిత బంధు మాకెందుకు ఇయ్యలే అంటూ నిజమైన దళితులు ఎమ్మార్వో దగ్గర రేకులపల్లి సర్పంచ్ ను నిలదీసిన గ్రామస్తులు ఎమ్మార్వో మాలతి రేకులపల్లి దళితులకు మీరు అన్నట్టుగా దళితులు కాని వారికి ఇచ్చారో మేము ఎంక్వయిరీ చేసి సరిగ్గా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారని రేకులపల్లి గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో రేకులపల్లి దళిత సంగ సభ్యులు అందరూ పాల్గొన్నారు



# పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు ప్రారంభం

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల(ప్రశ్న న్యూస్)పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల సమస్మరణలో భాగంగా ఈనెల 21న పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమంలో స్మృతి పరేడ్ నిర్వహించి అమర వీరుల త్యాగానికి నివాళులు అర్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు., పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21 నుండి జాతీయ ఐక్యత దినోత్సవం అక్టోబర్ 31వ (తేది :21- 10- 2023 నుండి 31 -10 - 2023) వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది,ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసు విధులు, త్యాగాలు, సాంకేతిక వినియోగం, ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుంది.ఆన్లైన్ లో వ్యాసరచన పోటీలువ్యాసరచన పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో అభ్యర్థులు పాల్గొనవచ్చును. వ్యాసరచన పోటీలు కేటగిరీల వారిగా స్టూడెంట్స్ కు ఇంటర్మీడియట్ వరకు (సమర్థవంతమైన పోలీసింగ్ కోసం సాంకేతిక పరిజ్ఞానం వినియోగం) స్టూడెంట్స్ కు (సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడం లో పోలీస్ పాత్ర) అనే అంశాల మీద విద్యార్థులకు ఆన్లైన్ నందు వ్యాసరచన పోటీలు నిర్వర్తించడం జరుగుతుంది ఆన్లైన్లో 28 అక్టోబర్ 2023 వరకు సమర్పించవచ్చును. ప్రతిభ కనబరిచిన ముగ్గురు అభ్యర్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు సంపాదించాలని అన్నారు.

### పోలీసులకు వ్యాసరచన పోటీలు

కానిస్టేబుల్ అధికారి నుండి ఏ ఎస్.ఐ స్థాయి అధికారి వరకు పోలీసులకు పని జీవిత సమతుల్యత. ఎస్.ఐ స్థాయి అధికారి మరియు పై స్థాయి అధికారులకు సమాజం లో లింగ సమానత్వాన్ని కాపాడడం లో పోలీస్ పాత్ర. వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని తెలియజేశారు.ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత లభిస్తుందని తెలియజేశారు.రక్తదాన శిబిర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు దగ్గరికి వెళ్లి వారి త్యాగాలకు గుర్తుగా నివాళులు అర్పించడం జరుగుతుంది.

### షార్ట్ ఫిలిమ్స్, ఫోటోగ్రఫీ పోటీలు

జిల్లా పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతకు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, వీడియో గ్రాఫర్లకు, పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాలలో పోలీసుల సేవ, ఇతర పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు మించకుండా షార్ట్ వీడియోలను రూపొందించాలని, ప్రతిభ కనబరిచిన



మొదటి మూడు ఫోటోలను, వీడియోలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్ర పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఫోటోలు, వీడియోలు ఈనెల తేది: 23-10-23 లోపు సంబంధిత పోలీస్ స్టేషన్లలో అందించాలి.

ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పబ్లిక్ స్థలాల్లో, పోలీస్ అమరవీరుల గురించి తెలుపుతూ పోలీస్ కళా బృందం తో పాటల కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిదిలోని ప్రధాన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరుల బ్యానర్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ నెల అక్టోబర్ 21న జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో పోలీస్ అమరవీరుల కు ఘనంగా నివాళులు అర్పిస్తూ స్మృతి పరేడ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# శ్రీమహలక్ష్మీ అవతారంలో అమ్మవారు





సెక్రటేరియట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర నూతన సచివాలయంలోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా దేవి నవరాత్రుల ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఆలయంలోని అమ్మవారు వివిధ అవతారాల అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తున్నారు. అలయ పూజారి అద్వర్యం లోజరుగుచున్న ఈ ప్రత్యేక పూజాదికాలలో భాగంగా మంగళవారం నాడు గాయత్రిదేవిగా బుదవారం నాడు అన్నపూర్ణేశ్వరిగా, గురువారం నాడు శ్రీమహలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

### గాయత్రి అలంకారం..

గాయత్రీ దేవిని భక్తి శ్రద్ధలతో పూజించిన వారికి సుఖ సంతోషాలు లభిస్తాయని చాలా మంది నమ్ముతారు. గాయత్రీ మాతను పరబ్రహ్మస్వరూపిణి, వేదమాత, జగత్ మాత అని కూడా అంటారు.

### అన్నపూర్ణాదేవి అలంకారం..

అందరికీ అన్నం పెట్టే అమ్మగా అన్నపూర్ణను భక్తులు కొలుస్తారు. అమ్మ ను కొలిచిన వారి ఇంట సౌభాగ్యం తో వర్థిల్లుతుందని భక్తుల విశ్వాసం.

### శ్రీమహలక్ష్మీ అలంకారం..

ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రకటించే అష్టలక్ష్ముల సమిష్టి రూపంగా శ్రీమహాలక్ష్మీ రూపాన్ని పేర్కొంటారు. మహాలక్ష్మీ సర్వమంగళకారిణి, ఐశ్వర్యప్రదాయిని, వరాలిచ్చే చల్లని తల్లి, సిరిసంపదలు కురిపించే మాత అయిన శ్రీమహాలక్ష్మీ రూపంలోని అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

# నమ్మకంతో వక్కటై,
# నయవంచకుడై ప్రాణం తీశాడు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) భర్త వేధింపులు,వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు, పనిచేస్తున్న సంస్థలో సమస్యలతో ఓ యువతి బలవన్మరణానికి పాల్పడింది.భర్తతో కలిసి ఉండేందుకు సెలవుపై వెళ్లిన యువతి బలవంతంగా ప్రాణాలు తీసుకుని వృద్ధులైనతల్లిదండ్రులకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.తానో బ్యాంకు ఉద్యోగి,భర్త తీరుతో విసిగిపోయిన యువతి బలవంతంగా ప్రాణాలు తీసుకున్న ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.విజయవాడ భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన బండారు సౌజన్య,నగరంలోని మధునగర్ కెనరా బ్యాంకు బ్రాంచిలో పనిచేస్తోంది.ఈ మెకు 2021 నవంబర్లో నెల్లూరు జిల్లా ఉలవపాడుకు చెందిన వెంకటేశ్వర్లుతో వివాహం జరిగింది.వెంకటేశ్వర్లు ప్రైవేట్ కంపెనీలో హెచ్ఆర్ మేనేజర్గా పనిచేస్తున్నాడు. వెంకటేశ్వర్లు సికింద్రబాబాద్ ప్రాంతంలో జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ శైలి గార్డెన్లోని ఫ్లాట్లో ఉంటున్నారు. సౌజన్య తల్లిదండ్రులతో కలిసి విజయవాడలోనివసిస్తున్నారు. వివాహం జరిగే సమయానికి ఆమె హైదరాబాద్ బదిలీ కోరుకున్నా, బ్యాంకు యాజమాన్యం విజయవాడకు బదిలీ చేసింది. గత కొన్నేళ్లుగా హైదరాబాద్ బదిలీ కోసం ప్రయత్నిస్తోన్న సౌజన్య విజ్ఞప్తిని బ్యాంకు యాజమాన్యం పట్టించుకోవడం లేదు. స్పౌజ్ గ్రౌండ్లో తాను భర్తతో కలిసి ఉండేందుకు అనుమతించాలని కోరుతున్నా ఉన్నతాధికారులు ఇటీవలి బదిలీల్లో ఆమెకు ట్రాన్స్ఫర్ ఇవ్వలేదు. దీంతో నవంబర్11న లాస్ ఆఫ్ పే మీద సెలవుపై భర్త వద్దకు వెళ్లింది. పెళ్లైన తర్వాత రెండేళ్లుగా భార్యభర్తలు చెరో చోట పనిచేస్తున్నారు.భర్తతో కలిసి ఉండేందుకు వెళ్లిన నెల రోజుల్లోనే ప్రాణాలు కోల్పోయింది.పెళ్లైన తర్వాత భర్త దూరంగా ఉండటంతో మానసికంగా కుంగిపోయింది. దీనికి తోడు భర్త క్రెడిట్ కార్డులతో లక్షల రుపాయలు అప్పులు చేసి వాటిని తీర్చాల్సిందిగా ఆమెపై ఒత్తిడి చేసేవాడు. ప్రతి నెల క్రెడిట్ కార్డుల బిల్లులు ఆమె జీతం నుంచి చెల్లించాల్సి వచ్చేదని స్నేహితులకు చెప్పుకుని బాధపడేది. వైవాహిక జీవితం సంతోషాన్ని మిగల్చక పోవడంతో విడాకులు తీసుకోవాలని భావించినా వృద్ధులైన తల్లిదండ్రుల్ని బాధపెట్టడం ఇష్టం లేక సర్దుకు పోయింది. భర్త ప్రవర్తన, అలవాట్ల గురించి ఆడపడుచులకు చెప్పినా ఆమెను వారు నిందించే వారు. సంసార జీవితం సంతోషాన్ని మిగల్చకపోవడం,భర్తతో సఖ్యత లేకపోవడం, పిల్లలు లేకపోవడం వంటి కారణాలతో తరచూ మనస్తాపానికి గురయ్యేదని బంధువులు తెలిపారు.కొద్ది నెలల క్రితం విజయవాడ నుంచి హైదరాబాద్ బదిలీపై వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నించినా ఫలించకపోవడంతో భర్తతో కలిసి ఉండాలనే ఉద్దేశంతో లాస్ ఆఫ్ పే మీద సెలవుపై వెళ్లింది.అప్పటి నుంచి యాప్రాల్లో భర్తతో కలిసి ఉంటోంది. భర్త దగ్గరకు వెళ్లిన తర్వాత అతని అలవాట్ల విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. సౌజన్య హైదరాబాద్ వెళ్లిన తర్వాత కూడా భర్త ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయి రాత్రి పొద్దుపోయే వరకు ఇంటికి రాకపోవడం,నిత్యంమద్యం సేవించి వస్తుండటంపై ఆమె అభ్యంతరం తెలిపేది.ఇంట్లో రోజంతా ఒంటరిగా ఉండాల్సి రావడంతో ఇబ్బంది పడేది. మొన్న మంగళవారం రాత్రి ఇదే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.అర్థరాత్రి దాటాక తన గదిలో సీలింగ్ ఫ్యాన్కు ఊరేసుకుంది. ఆ తర్వాత చాలా సేపటికి గమనించిన



వెంకటేశ్వర్లు వాచ్మాన్ సాయంతో కిందకు దింపి అప్పటికే చనిపోయిందని గుర్తించాడు.మృతురాలు రాసిన సూసైడ్ నోట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బుధవారం ఉదయం పనిమనిషి వచ్చే వరకు మృతదేహం వద్దే వెంకటేశ్వర్లు కూర్చుండి పోయాడు. పనిమనిషి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.భర్త వద్దకు వెళ్లకుండా తమ వద్దే ఉన్నా కుమార్తె ప్రాణాలతో ఉండేదని తల్లిదండ్రులు వాపోయారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చే వరకు పెళ్లి చేసుకోకూడదనే లక్ష్యంతో కష్టపడి 2017లో బ్యాంకు ఉద్యోగం సాధించిందనని బందువులు తెలిపారు. తమ వద్ద ఉన్నా కుమార్తె ప్రాణాలతో ఉండేదని మృతురాలి తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం తర్వాత మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు జవహర్ నగర్ పోలీసులు. అలాగే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామన్నారు పోలీసులు.

# బోయిన్ పల్లి హస్మత్ పేటలో బతుకమ్మ వేడుకలు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయానికి అద్దం పట్టేది బతుకమ్మపండుగ..ఆడపడుచులు ఘనంగా నిర్వహించుకునే పండగ బతుకమ్మ పండగ. బోయిన్ పల్లి డివిజన్ లో హస్మత్ పేట బిఆరెఎస్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు శాలిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కారిక్రమాం.స్థానిక మహిళలు పువ్వు పువ్వు పేర్చి బతుకమ్మ ను తయారు చేసి దీప దూప నైవేద్యాలతో.. ఇంటి వాకిట్లో పెట్టి స్థానిక ఆడపడుచులు ఏకమై బతుకమ్మ పాటతో రాగం తీస్తు, చేయి చేయి కలుపుతూ ముందుకు సాగారు. చిన్న పెద్ద తేడా లేకుండా సుమారు రెండు వందలమంది మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్. ఆయన మాట్లాడుతూ డివిజన్ లో ఉన్నా మా అక్క,చెల్లెళ్లకు ఎలాంటి ఇబ్బందులుతలేత్తకుండా ముందస్తుగా వేడుకలకు సర్వం సిద్ధం చేశామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అత్యధికంగా నిధులు తీసుకువచ్చి బోయిన్ పల్లి డివిజన్ ప్రాంతాన్ని అద్దంలా తీర్చి దిద్దామని మరోసారి స్పష్టం చేశారు. రేపు జరుగ బోయే ఎన్నికల్లో డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీని ఎమ్మెల్యేకి కానుకగా ఇస్తామని ప్రజలు ముక్త కంఠంతో చెప్తున్నారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నేత మక్కల నర్సింగ్ రావు, డివిజన్ జనరల్ సెక్రటరీ హరినాథ్, డివిజన్ ఎస్సి సెల్ బుర్రి యాదగిరి, భారసా సినియర్ ఉద్యమకారులు, కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి పోచయ్య,మట్టి శీను,చారి,పిట్ల రాజు ,గణేష్ కుమార్, రాజు గౌడ్ ,అనురాధ, వాణి, శశికల పద్మలత,పద్మక్క, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఏడులో ప్రచారం,బతుకమ్మ వేడుకల్లో అక్క చెల్లెల్లు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్నా ఏడవ వార్డ్ లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు గులాబి నేతలు.రెండో రోజు ప్రచారంలో భాగంగా తిరుమలగిరిలో పలు బస్తిలు కాలనీల్లో ఇంటింటికి తిరుగుతూ సీఎం కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు బీఆర్ఎస్ కు వేసి గెలిపించాలని కంటోన్మెంట్ అధికార పార్టీ అభ్యర్థి లాస్య నందిత.కాంపెనింగ్ లో దప్పు కొడుతూ..కళాకారులు జై కెసిఆర్, జై కేటీఆర్ అంటూ ముందుకు సాగుతూ ఓటర్లను ఆకర్షిస్తూ ముందుకు సాగారు. ప్రచారంలో గులాబీ నేతలు కార్యకర్తలు జయహో సాయన్న అంటూ బస్తిల్లో నినాదాలు చేశారు. ఎటు చూసిన గులాబీ జండాలే కనిపించడంతో పండగ వాతావరణం నెలకొన్నది. నిన్న అభ్యర్థి లాస్య నందిత పెద్ద కామేలా, నెహ్రు నగర్, సెంచరీ పార్క్, ఎల్ఐసి కాలనీ, గంగయ్య బస్తీ లో పాదయాత్ర నిర్వహించారు. దీనికి దోడుగా బీఆర్ఎస్ సీనియర్ మహిళా నేత నివేదిత,మాజీ బోర్డు సభ్యులు భాగ్యశ్రీ కలిసి సీఎం కెసిఆర్ ఉన్నత వరకు అభివృద్ధి సంక్షేమానికి స్వర్ణయుగం కొనసాగుతుందని, బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితని గెలిపిస్తే సికింద్రాబాద్ కాన్యోన్మెంట్ లో జిఠిలమైన సమస్యలకు



పరిస్కారిస్తుందని జంట నాగరాల్లో ఉన్న ఇరవై నాలుగు నియోజకవర్గాల్లో ఒకటైన సికింద్రాబాద్ కంటోన్మెంట్ ని రోల్ మోడల్గా తీర్చి దిద్దడమేకాకుండా,సిఎన్టీ నీ మరింత అభివృద్ధి చేస్తుందని నివేదిక స్పష్టం చేశారు.అలాగే మొన్న రాత్రి నాల్గో వార్డు పికెట్ మైదానం లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ముఖ్యఅతిధిగా భారాసా అభ్యర్థి లాస్య నందిత పాల్గొన్నారు.స్థానికంగా వందలకొద్ది మహిళలు బతుకమ్మ సంబరాల్లో పాల్గొని దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కూతుర్లు లాస్య నందిత, నివేదిత"బతుకమ్మ బతుకమ్మ



ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తాళం వేశారు.ఈ కార్యక్రమం లో కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామకుమార్, ప్యారసాని భాగ్యశ్రీ, నళిని కిరణ్, సీనియర్ నేతలునవీన్, సుధాకర్, విశ్వనాధ్, రాజు, ఏడో వార్డ్ అధ్యక్షులు తేజ్ పాల్, యస్వంత్ కుమార్, కంటోన్మెంట్ జాగృతి అధ్యక్షురాలు సరిత, అనురాధ,దుర్గా ప్రసాద్, చిన్న, పెరుమాల్, శత్రుమధు, కుర్మయ్య, రాజేష్ మధు,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాచండీదేవి రూపంలో దుర్గమ్మ

**విజయవాడ** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్స వాల్లో భాగంగా ఐదో రోజు నేడు శ్రీమహాచండీదేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఏడాది నుంచే కొత్తగాఇంద్రకీలాద్రిపై మహాచండీదేవి రూపంలో అమ్మవారిని అలంకరించారు.దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మీ, మహాకాళీ, మహాసరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా శ్రీమ హాచండీ అమ్మవారుఉద్భవించింది. శ్రీచండీ అమ్మవారిలో అనేక మంది దేవతలు కొలువై ఉన్నారు. శ్రీమహాచండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్టే. అమ్మవారి అనుగ్రహంతో విద్య, కీర్తి, సంపదలు లభిస్తాయనిభక్తుల ప్రగాఢ విశ్వాసం.

# అట్టహాసంగా తెలంగాణవీణ దినపత్రిక ప్రారంభం

### - ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు,వివిధ పార్టీల నేతలు

కాప్రా (ప్రశ్న న్యూస్) చిన్న పత్రికగా ప్రారంభమైన %--%తెలంగాణ వీణ' త్వరలోనే దినదిన ప్రవర్ధమానంగా వెలుగొందాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను వెలికితీయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. గురువారం తెలంగాణ వీణ దినపత్రిక ప్రారంభోత్స కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈసీఐఎల్ , మైత్రి అపార్టుమెంట్ లో ని పత్రిక కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు అధికారులు, వివిధ పార్టీల నేతలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ వీణ ప్రారంభ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం దినపత్రిక యజమాన్యానికి, సిబ్బందికి ప్రత్యేకంగా అతిథులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం వారు మాట్లాడుతూ, పత్రిక విలువలను కాపాడుతూనే ప్రజల పక్షాన వారిధిగా నిలబడాలని సూచించారు. సమాజంలో జరగుతున్న అన్యాయాలు, మోసాలపై నిర్భయంగా పోరాటం చేయాలన్నారు. ఇందులో జర్నలిస్టులు ఎప్పుడు...ఎలాంటి సమయంలోనూ వెనకంజు వేయవద్దన్నారు. ఉన్నతమైన విలువలతో పత్రికను ముందుకు తీసుకెళ్లినప్పుడే ప్రజల గుండెల్లో పది కాలాల పాటు పదిలంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాచకొండ అదనపు పోలీసు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు వెంకట రమణ, కుషాయిగూడా ఏసీపీ రవీందర్, చర్లపల్లి స్టేషన్ ఆఫీసర్ మల్లికార్జున్, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ,



ప్రముఖ సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, మేస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్, తెలుగు నిర్మాతల మండలి కోశాధికారి తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు మెగుళ్లపల్లి ఉపేందర్ గుప్త, బీఆర్ఎస్ ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, కొత్త రామారావు , పజ్జూరి పావనిమణిపాల్ రెడ్డి, రవీందర్ రావు, కాసం మహిపాల్ రెడ్డి, లిథున్ , సురేందర్, గడ్డంశ్రీను, నర్సింహా, రాజు, మేర్గు భాస్కర్, రేగిళ్ల సతీష్ రెడ్డి , పాల్గొన్నారు.

# వైఎస్సార్ తెలంగాణ పార్టీలో దరఖాస్తుల స్వీకరణ



**హైదరాబాద్** వైఎస్సార్ తెలంగాణ పార్టీలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకొనసాగుతోంది. జుక్కల్ నియోజక వర్గం నుంచి పోటీ చేసేందుకు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే పండరి దరఖాస్తు పెట్టుకున్నారు. తన దరఖాస్తునుఅధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి కి అందజేసారు.

# శ్రీశైల క్షేత్రంలో స్కందమాత స్వరూపంలో అమ్మవారి దర్శనం

**దసరా మహోత్సవాల భాగంగా ప్రతి రోజ కుమారి పూజలు నిర్వహణ**

**శ్రీ స్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న శేషవాహనసేవ**









శ్రీశైలం (ప్రశ్న న్యూస్)దసరా మహోత్సవాలలో భాగంగా అయిదవ రోజు ఉదయం. అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేష కుంకుమార్చనలు, నవానరణార్చనలు, జహనుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహెూమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి.అదేవిధంగా రుద్రహెూమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి. అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణార్చన, కుంకుమార్చన, చండీ హెూమం జరిపించబడుతాయి.రోజు రాత్రి 9,00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీ పూజలు జరుగనున్నాయి. కుమారీ పూజ దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది.ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం స్కందమాత అలంకారం ఈ నవరాత్రి మహెూత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని స్కందమాత స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది.నవదుర్గలలో ఐదవరూపమైన ఈ దేవి చతుర్భుజాలను కలిగిఉండి, ఒకచేతిలో స్కందుణ్ణి పట్టుకుని ఉండి మిగిలిన చేతులలో పద్మాలను, అభయముద్రలను ధరించి ఉంటుంది. ఈమె ఒడిలో బాలుని రూపంలో స్కందుడు (కుమారస్వామి) కూర్చొని ఉంటాడు. స్కందదేవుని జనని కావడం వలన ఈ దుర్గాస్వరూపం స్కందమాతగా ప్రసిద్ధి చెందింది. ఈ స్కందమాతను ఉపాసించడం వల్ల . స్కందదేవుని కూడా ఉపాసన చేసిన ఫలితం లభిస్తుందని చెబుతారు. ఈ దేవిని ఆరాధించడం వలన సకల కోర్కెలు నెరవేరడమే కాకుండా శాంతి సౌఖ్యాలు లభిస్తాయి.శేషవాహన సేవ ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు శేషవాహనసేవ జరిపించబడుతుంది.ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, శేష వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

# తార్నాక డివిజన్లో అక్రమ నిర్మాణాల జోరు

**నోటీసులు ఇచ్చి కూల్చివేతలు మరిచిన అధికారులు**

**నోటీసులు ఇచ్చిన స్పందించని అక్రమ నిర్మాణదారులు**

**రాజకీయ నాయకుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు**







తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని లోని అయిదు డివిజన్ లలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లను కబ్జా చేసి సెట్ బ్యాక్ లు లేకుండా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా సిబ్బంది, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. జి ప్లస్ 2 అనుమతి తీసుకొని నాలుగు, అయిదు బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు. సర్కిల్ పరిధిలో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి. కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు. కిందిస్థాయి ఉద్యోగులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానుల నుంచి వసూలు చేస్తూ అక్రమ కట్టడాల గురించి సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. తార్నాక డివిజన్ నందు లాలాపేట అయ్యప్ప స్వామి గుడి ప్రక్కల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న కేవలం నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా అధికారులు మౌనం వహిస్తున్నారని కాలనీ వాసులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఫిర్యాదు చేసినా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు కూల్చివేతలు చేయడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ సెల్లర్ తో పాటు అక్రమ అంతస్థుల నిర్మాణాలు జరుగుతున్న కానీ ఇలా పదుల సంఖ్యలో అక్రమ కట్టడాలు అధికారుల దృష్టికి వెళ్లిన కూడా ఆ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారు. సికింద్రాబాద్ సర్కిల్ నూతనంగా వచ్చిన ఏసీపీ అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటారో లేదా అందరి అధికారుల లాగా చర్యలు తీసుకోకుండా గాలికి వదిలేస్తారో చూడాలి. కాసులకు కక్కుర్తి పడి అధికారులు అక్రమ నిర్మాణాలను చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు కార్యాలయాల నుంచి బయటకు వచ్చి అక్రమ నిర్మణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జెడ్ సి, డీసీ స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## స్ట్రాంగ్ రూంలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలి



**జగిత్యాల** శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో స్ట్రాంగ్ రూం లను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు.

ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా గురువారం రోజున జగిత్యాల నియోజక వర్గానికి సంబంధించిన వి.ఆర్.కే. కళాశాలలో ప్రతిపాదిత ఓట్ల లెక్కింపు కేంద్రం, మినీ స్టేడియంలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం, ధర్మపురి నియోజక వర్గానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఆయా స్ట్రాంగ్ రూంలలో అవసరమైన పనులు చేపట్టాలని, స్ట్రాంగ్ రూం ల ముందు సిసి కెమెరాలు, విద్యుత్ లైట్స్, తదితర ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అవసరమైన బారికేడింగ్ చేయించాలని అన్నారు. స్ట్రాంగ్ రూం లకు అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, ఆర్డీవోలు నరసింహ మూర్తి, రాజేశ్వర్, పోలీసు, రెవిన్యూ, పంచాయతీ రాజ్, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు, మునిసిపల్ కమిషనర్ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రస్తా వీధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**నంద్యాల** చాగలమర్రి గ్రామంలోని బుగ్గ రస్తా వీధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెల్త్ సూపర్వైజర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో బుగ్గరస్తా వీధిలో ఉన్నటువంటి వృద్ధులకు, పేషెంట్లకు , గర్భవతులకు బీపీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి వాటిని అదుపులో ఉంచుకోవడానికి ఏ ఏ ఆహార పదార్థాలు తినాలి మరియు ఎక్కువ ఆలోచనలు చేయకుండా, కోపం ఎక్కువ తెచ్చుకోకుండా మనసు ప్రశాంతంగా ఉంచుకుంటే ఎటువంటి జబ్బులు దరి చేరవని సూపర్వైజర్ సలహాలు ఇచ్చారు. ఈనెల 21 వ తారీఖున శ్రీ వాసవి డిగ్రీ కళాశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అనేది నిర్వహించబడుతుంది. అక్కడికి ప్రభుత్వ డాక్టర్లు వచ్చి ప్రజల యొక్క ఆరోగ్య సమస్యలకు తగినటువంటి సూచనలు మరియు మందులను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ సూపర్వైజర్ పేషెంట్లకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత కుమారి, ఆశ వర్కర్ విజయలక్ష్మి, వాలంటీర్ గౌసియా తదితరులు పాల్గొన్నారు

## అమ్మాయితో అడ్డంగా

# బుక్కైన కానిస్టేబుల్

**హైదరాబాద్ :** ఈజ్ రూల్.. రూల్ ఫర్ ఆల్. ఇది మర్చిపోయి నేను ఎం చేసిన అడిగేవాళ్ళే లేరు నాకేంటి అని రెచ్చిపోతే. నువ్వెంటి నీ తల్లో జేజమ్మ కూడా చట్టానికి తలవంచక తగప్పదు అంటారు అధికారులు. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు ఆచి తూచి వ్యవహరించాలి. లేకపోతే మొదటికే మోసం వస్తుంది. ఇంతకీ ఎం అయిందా? అనేగా మీ సందేహం.. లాడ్జిలో తప్పుడు పనులను చేసే వాళ్ళని బుక్ చెయ్యాల్సిన కానిస్టేబుల్ తానే యువతితో రాసలీల సాగిస్తూ అడ్డంగా బుక్ అయ్యాడు. ఈ ఘటన గుంటూరులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. గుంటూరులో శ్రీనివాస రావు అనే వ్యక్తి కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.ఇతనికి ప్రకాశం జిల్లాకు చెందిన యువతితో వివాహం జరిగింది. అయితే శ్రీనివాస రావు మరో యువతితో వివాహేతర సంబంధాన్ని సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో భార్య భర్తలకు తరుచు వాగ్వివాదాలు జరుగుతుండేవి. భార్య ఎన్ని సార్లు అడిగిన అలాంటిది ఏమి లేదని బుకాయించేవాడు శ్రీనివాస్. కాగా ఓ లాడ్జిలో శ్రీనివాస్ రావు యువతో ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు శ్రీనివాస్ రావు భార్య, బంధువులు. వెంటనే భార్య, బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లాడ్జిలో ఉన్న శ్రీనివాస్ రావుని అలానే యువతిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు

# ఫ్యామిలీ మొత్తాన్ని లేపేసింది

**ముంబై :** భరిస్తున్నారు కదా అని బాధపెడితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఎందుకంటే విసిగిపోయిన మనసు మనిషి ఆలోచలను వికృతంగా మారుస్తుంది. ముంబయి లోని ఓ కుటుంబంలో జరిగిన వరుస హత్యలే ఇందుకు నిదర్శనం. వివరాలలోకి వెళ్తే.. మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలో శంకర్ కుంభరే, విజయ దంపతులకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమారుడు రోషన్ సంఘమిత్ర అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కాగా 5 నెలల క్రితం సంఘమిత్ర తండ్రి ఆత్మ హత్య చేసుకుని మరణించారు . తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న సంఘమిత్రకి అత్తింటి వేధింపులు ఎక్కువైయ్యాయి. ఓ వైపు తండ్రిని కోల్పోయిన బాధ. మరో వైపు అంతింటి వేధింపులతో విసిగిపోయిన సంఘమిత్ర క్రూరంగా మారిపోయింది. ఎంతగా అంటే భర్తతో సహా అంతింటి వాళ్ళందరిని చంపెయ్యాలని నిర్ణయించుకుంది. ఇంతలో తనకి రోసా అనే మహిళతో స్నేహం ఏర్పడింది.ఈ నేపథ్యంలో తెలంగాణ నుండి విషం కొనుగోలు చేసింది సంఘమిత్ర. ఆ విషాన్ని నీటిలో కలిపి అత్తింటి వారికి ఇచ్చింది. మొదట సెప్టెంబర్ 20వ తేదీన శంకర్ కుంభరే, అతని భార్య విజయ అనారోగ్యం పాలయ్యారు. కాగా సెప్టెంబర్ 26వ తేదీన శంకర్ మరణించగా మరుసటి రోజు అతని భార్య విజయ మృతి చెందింది. అనంతరం శంకర్ కుమార్తెలు కోమల్, ఆనంద , కుమారుడు రోషన్ ఆరోగ్యం విషమించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8వ తేదీన కోమల్, 14వ తేదీన ఆనంద, 15వ తేదీన రోషన్ మరణించారు. తల్లిదండ్రులను చూడడానికి ఢిల్లీ నుండి వచ్చిన శంకర్ పెద్ద కుమారుడు సాగర్ కూడా అనారోగ్యం పాలయ్యాడు, అలానే సాగర్ కార్ డ్రైవర్, శంకర్ వాళ్ళని చూడడానికి వచ్చిన బంధువు కూడా అనారోగ్యానికి గురైయ్యారు. దీనితో ఈ వార్త చుట్టుపక్కల గ్రామాలల్లో కలకలం రేపింది.నేపథ్యంలో పోలీసులు 4 బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా అసలు నిజం వెలుగు చూసింది. అత్తింటి వాళ్ళ ఆరళ్లకు విసుగ్గ చెందిన ఆయింటి చిన్న కోడలు సంఘమిత్ర, స్నేహితురాలు రోసా తో కలిసి అత్తింటివారిని హతమార్చింది. అయితే ప్లాన్ ప్రకారమే తన భర్తకు రావాల్సిన ఆస్థిని ముందుగానే తన పేరు మీద రాయించుకుంది. అనంతరం హత్యలు చేయడం ప్రారంభించింది. కోడలి కక్షకు 3 వారాలలో 5 మంది పండుటాకుల్లా రాలిపోయారు.

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడతా

**హైదరాబాద్** మలక్ పేట సలీమ్ నగర్ లోని బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి ఇంటి వద్ద కోలాహలం మిన్నంటింది. అయనత్రిపుర గవర్నర్ గా నియమితులైన విషయం తెలిసిందే. దింతో అయన అభిమానులు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఇంద్రసేనారెడ్డికి కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ట్విట్టర్ లో శుభాకాంక్షలు తెలిపారు.ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ త్రిపుర ప్రభుత్వం నుంచి ఉదయం ఫోన్ వచ్చిందన్నారు. బీజేపీలో ఉన్న వారికి గుర్తింపు వస్తుందన్నారు. గవర్నర్ గా నియమించడం పట్ల ఇంద్రసేనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనకు వచ్చిన ఈ గుర్తింపు మలక్ పేట ప్రజలకు దక్కుతుందన్నారు. మలక్ పేట ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, నడ్డాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆ ముగ్గురి మార్గదర్శనంలో పనిచేస్తానన్నారు.

## కుట్టు శిక్షణతో ఆర్థిక స్వావలంబన

**కాకినాడ** పేద, మధ్య తరగతి మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు శిక్షణ ఒక సాధనంగా దోహదపడుతుందని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ మోటూరి మంగతాయారు పేర్కొన్నారు. స్థానిక మహిళ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, నలుగురు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు శిక్షణలో మరియు ముగ్గుల పోటీ లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంగతాయారు మాట్లాడుతూ స్త్రీలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడ్డప్పుడే మహిళా సాధికారత లభించినట్లని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ప్రతి చిన్న అవసరానికి ఇంట్లో పురుషులపై ఆధారపడకుండా ఆర్థిక స్వావలంబన సాధించాలని అన్నారు. గృహాలకు పరిమితమైన మహిళలకు ఇప్పటివరకు 16 బ్యాచులకు కుట్టు శిక్షణలో తర్ఫీదు నిచ్చి వారికి జీవనాధారం కల్పిస్తున్న లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ సేవలు అభినందనీయమని అన్నారు. అదేవిధంగా నాలుగు కుట్టు మిషన్లు సమకూర్చిన డాక్టర్ చంద్రగుప్త, టిసి దేవకీదేవి లను మంగతాయారు అభినందించారు. క్లబ్ అధ్యక్షురాలు ఎం. ప్రసూన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్లబ్బు కార్యదర్శి శ్రీదేవి రెడ్డి, కోశాధికారి శ్రీవాణి, గణేష్ ప్రసాద్ ,వసంత కుమారి, ముత్తా రాజేశ్వరి, కళ్యాణి ,నాగిరెడ్డి లక్ష్మి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ హైమావతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు కక్షపూరితం

**- మాజీ ఎంపి హర్ష కుమార్**

**రాజమండ్రి** టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ కక్షపూరితమని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు.ఆయనపై ప్రభు త్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ అధినేతపై నేరారోపణ మాత్రమే జరిగిం దని,ఆయన నేరం చేసినట్లు ఇంకా నిర్ధారణ కాలేదన్నారు. ఆయన నేరం చేసినట్లు ఎలాంటి నిర్ధారణ జరగక పోయినా నలభై రోజులుగా జైల్లో ఉంటున్నార న్నారు. ఆయన ఆరోగ్యం, వయస్సు దృష్ట్యా కోర్టు బెయిల్ మంజూరు చేయాలని కాంక్షించారు. చంద్రబాబు రాజమహేంద్రవరం కేంద్రకారాగారంలో ఉన్నారని, ఈ జైలు వ్యవహారాలను సాధారణంగా అధికారులు పర్యవేక్షిం చాలని, కానీ ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నేత సజ్జల పర్యవేక్షిస్తున్నారని ఆరోపించారు.

## చంద్రబాబు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ** స్కిల్ డెవలప్ మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రిమాండ్ ను ఏసీబీ కోర్టు మరోసారి పొడిగించింది. చంద్రబాబు రిమాండ్ గురువారం తో ముగియనుండడంతో ఆయనను పోలీసులు వర్చువల్ గా న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. తరువాత అయన రిమాండ్ ను నవంబర్ 1 వరకు పొడిగిస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో జైలులో తన సెక్యూరిటీ విషయంలో పలు అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు కోర్టుకు తెలిపారు.దీంతో భద్రత విషయంలో ఎలాంటి అనుమానాలు ఉన్నా లిఖితపూర్వకంగా అందించాలని కోర్టు ఆయనకు సూచించింది. వాటిని వివరిస్తూ జైలు నుంచి లేఖ రాయాలని జడ్జి చెప్పారు. ఆ లేఖను తనకు అందజేయాలని జైలు అధికారులను ఆదేశించారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో దాఖలైన పిటిషన్ల నేపథ్యంలో జడ్జి స్పందించారు. చంద్రబాబు ఆరోగ్యంపై అధికారులను ఆరా తీశారు. ఆయన మెడికల్ రిపోర్టులు కోర్టుకు అందజేయాలని ఆదేశించారు. చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## దుర్గమ్మనుదర్శించుకోవడం అనందంగా వుంది

**విజయవాడ** దుర్గమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రసహాయ మంత్రి ఏ నారాయణ స్వామి అన్నారు. శుక్రవారం అయన ఇంద్రకీలాద్రిలో అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. కుటుంబ సమేతంగా దర్శించుకుంటే బాగుండేదన్న భావం కలిగింది. మూల నక్షత్రం రోజు అమ్మవారిని లక్షలాదిమంది దర్శించుకుంటారు. ప్రధాని మోడీ నవరాత్రుల సమయంలో ఉపవాస దీక్ష పాటిస్తారు.

## త్రిశక్తి మాత దేవాలయంలో

# అమ్మవారికి గాజుల అర్చన



**కోరుట్ల** కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేకంగా గాజుల అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొని తమను తమ పిల్లలను ఆరోగ్యంగా ఉంచుకొని తమకు సౌభాగ్యం కల్పించాలని అమ్మవారిని కోరారు ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్ ,ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, సహాయ కార్యదర్శి పోతని రాజేశం, కోశాధికారి ఆడువాల ప్రభాకర్, సభ్యులు కటుకం గంగారాం, కస్తూరి రాజేశ్వర్, చింత కృష్ణ స్వామి, బోగ గోపి, చింతకింది సత్యనారాయణ, గాజుల రమేష్ ,అర్చకులు వినయ్ పంతులు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో సత్తా చాటిన హరికృష్ణ



**తుగ్గలి** పగిద్యాలలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో అసోసియేషన్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.హరికృష్ణ జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ప్రతిభ చాటినట్లు ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా యాదమర్రి గ్రామంలో జరిగే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన తెలియజేశారు.జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన హరికృష్ణ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్య కమిటీ చైర్మన్ మల్లికార్జున మరియు గ్రామ ప్రజలు తదితరులు హరికృష్ణ ను అభినందించారు.

# జనసేనలో చేరికలు

**మదనపల్లె** జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కు బహుమతిగా ఇస్తామని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. నేడు మదనపల్లె పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున యువత జనసేన పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు దారం అనిత, హరిప్రసాద్, హరిహరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదర్శాలు నచ్చి పెద్ద ఎత్తున యువత జనసేన పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే నేడు పెద్ద సంఖ్యలో యువత జనసేన పార్టీలోకి చేరడం జరిగిందని అన్నారు. వీరందరూ జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## కోటంరెడ్డి వినోద్ రెడ్డి జనసేనను విమర్శించడం తగదు

**మదనపల్లె** వైసిపి వేసిన కుక్క బిస్కెట్లకు కక్కుర్తి పడి కోటంరెడ్డి వినోద్ రెడ్డి వైసిపి పంచన చేరాడని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి ఆరోపించారు. నేడు మదనపల్లె పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు జంగాల శివరాం, జగదీష్, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ వైసిపిలోకి కోటంరెడ్డి వినోద్ రెడ్డి వెళ్లడం అతని హక్కు అని అయితే జనసేన పార్టీని, పిఏసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ను విమర్శించడం సరికాదన్నారు. గతంలోనే పవన్ కళ్యాణ్ జనసేనలో ఉండాలంటే ఏమీ ఆశించకుండా 20 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసిన అంశాన్ని ప్రస్తావించారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ తీసుకొని, ఈ సారి అవకాశం రాదని భావించి వైసిపిలోకి వెళ్లిన నువ్వా జనసేన గురించి విమర్శించేది అని మండిపడ్డారు.

## వైకాపాను గద్దె దింపడానికి ప్రజలు సిద్ధం

**మదనపల్లె** రాష్ట్రంలో వైసీపీ పార్టీని భూస్థాపితం చేయాల్సిన ఆవశ్యకత ప్రజల పై ఉందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు జగన్మోహన రాజు స్పష్టం చేశారు.అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.అధ్యక్షుడిగా తొలిసారి మదనపల్లెకు వచ్చిన ఆయనకు టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్, బాలు స్వామి, ఎస్.ఏ.మస్తాన్, దొరస్వామినాయుడు, గిరీష్, ఇంతియాజ్, షంషీర్, వేమయ్య, నాగూర్ వలి, నవీన్ చౌదరి, మధుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సంపదను, రాష్ట్ర అభివృద్ధి పేరుతో తెచ్చిన పది లక్షల కోట్ల రూపాయల అప్పును దోచుకుంటూ నిర్దోషి అయిన చంద్రబాబు నాయుడి పై తప్పుడు కేసులు పెట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండ్ కో జైలుకు పంపడం దారుణం అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని టిడిపిని తమ పార్టీగా భావించి రానున్న ఎన్నికల్లో ఈ అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

## కాపు వనితల ప్రత్యేక పూజలు

**పాలకొల్లు** దేవీ నవరాత్రుల సందర్భంగా పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో యునైటెడ్ కాపు వనిత క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పసుపు,కుంకుమ గాజులు, పువ్వులు స్వీట్లను మహిళా భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి యామిని విజయలక్ష్మి మాట్లాడుతూ వనిత క్లబ్ ఆవిర్భావం నుంచి ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రులలో మహిళలకు పసుపు, కుంకుమ, గాజులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేకమంది మహిళా భక్తులు పాల్గొని ఈ పూజాది వస్తువులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వనిత వనిత క్లబ్ సభ్యులు రావి సృజన, గణేశుల రాధ, కర్రి రేవతి, మల్లిపూడి లక్ష్మి, రామలక్ష్మి ,నారిన సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫేస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం

**గూడూరు** గూడూరు పట్టణంలోని డిఆర్ డబ్ల్యూ మహిళా కళాశాలలో ఆంధ్రకు జగన్ ఎందుకు కావాలి చర్చ కార్యక్రమం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వరప్రసాద్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోకు గతంలో ఏ పార్టీ విలువ ఇవ్వలేదని ఒక జగన్మోహన్ రెడ్డి మాత్రమే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చారని గుర్తు చేశారు విద్యా వైద్య రంగాల్లోఅనేక మార్పులు తీసుకువచ్చారని గూడూరు పట్టణంలోని కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసామని వెల్లడించారు మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోకపోతే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని పేదవారు ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు ఈ సమావేశంలో నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,మీరా రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ యమునమ్మ ,వైస్ చైర్మన్ గోవర్ధన్ ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యారం మంజుల ,జడ్పిటిసి మన్యం శ్రీనివాసులు ,సర్పంచులు ఎంపీటీసీలు గృహ సారథులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## పైశాచిక ఆనందాన్ని పొందుతున్న జగన్

**పాలకొల్లు** చంద్రబాబు అక్రమ అరెస్టు చేసి 40 రోజులు కావస్తున్న అవినీతి నిరూపించకుండా ఆయనను విడుదల చేయకుండా పైశాచిక ఆనందాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొందుతున్నారని పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. 36వ రోజు యలమంచిలి, పోడూరు మండలం తెలుగు మహిళలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యముతో తెలుగుదేశం పార్టీ డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ వైయస్సార్ ప్రభుత్వం బీసీలను, దళితులను చాలా తక్కువ చేసి చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాజమండ్రిలో కలవడానికి వెళ్లడానికి అనేక ఆంక్షలు ఈ ప్రభుత్వం విధించడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రముఖ్యమంత్రి దళితులను బీసీలను గౌరవించకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

## మోహినీ రూపంలో మలయప్ప స్వామి

**తిరుమల** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన శ్రీ మలయప్పస్వామివారు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి పల్లకీసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.ఇక శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన కళాబృందాల ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.తిరుపతి శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులు భరతనాట్యాన్ని ప్రదర్శించి భక్తులను సన్మోహనపరిచారు.తమిళనాడుకు చెందిన రాజ బృందం శ్రీ కృష్ణ వైభవాన్ని అత్యంత మనోహరంగా ప్రదర్శించారు. పాండిచ్చేరికి చెందిన విచిత్ర బృందం మోహిని యట్టం ప్రదర్శించారు. చెన్నైకి చెందిన సుమన ఆధ్వర్యంలో కరకట్టం అనే సంప్రదాయ జానపద నృత్యం , నామ రామాయణం రూపకాన్ని ప్రదర్శించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. చెన్నైకి చెందిన సెల్వం బృందం జానపద నృత్యం,చెన్నైకి చెందిన విక్రమ్ ఆధ్వర్యంలో సంప్రదాయ కళల రూపకాన్ని ప్రదర్శించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు.

## అజారుద్దీన్‌పై నాన్ బెయిలబుల్ కేసు



**హైదరాబాద్ :** మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదైంది. ఉప్పల్ స్టేడియంలో వివిధ సామాగ్రి కొనుగోళ్లలో కోట్ల రూపాయల గోల్ మాల్ జరిగిందని ఆరోపిస్తూ హెచ్‌సీఏ సీఈవో సునీల్ చేసిన ఫిర్యాదుతో ఉప్పల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.అగ్నిమాపక పరికరాలు, క్రికెట్ బంతులు, బకెట్ కుర్చీలు, జిమ్ సామాగ్రితో సహా అనేక పరికరాల కొనుగోలు వ్యవహారంలో అవకతవకలు జరిగాయని సీఈవో ఫిర్యాదులో పేర్కొన్నారు. అజారుద్దీన్‌పై ఐపీసీ 406,409, 420, 465, 467, 471, 120(బీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. 2019-2022 మధ్య హెచ్‌సీఏ అధ్యక్షుడిగా అజర్ ఉన్న సమయంలో అక్రమాలను నిర్ధారించిన ప్రత్యేక విచారణ కమిటీ.

## ఎన్నికల వేళ పర్యావరణాన్ని బలిగొనవద్దు

**- రాజకీయ పార్టీలకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ :** ప్రత్యర్థికి మించి ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించాలనే ఉత్సాహంతో పర్యావరణ విధ్వంసక చర్యలకు పాల్పడవద్దని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసింది. తెలంగాణ శాసన సభ ఎన్నికల వేడి ముదురుతున్న వేళ ఓటర్లను ఆకట్టుకొనేందుకు, వారి వారి పార్టీల బలం నిరూపణ కోసం చేసే కార్ ర్యాలీ, బైక్ ర్యాలీ లాంటి కార్యక్రమాలకు స్వస్తి పలకాలనీ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్బీ హెచ్ రంగయ్య గురువారం బాగ్ లింగంపల్లి లో విలేకరుల సమావేశం ద్వారా రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. అలాగే జన సమీకరణ, సభలు, సమావేశాల్లో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్" వాడకుండా స్వయం నియంత్రణ పాటించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ వ్యవస్థ కీలకమన్న విషయాన్ని గ్రహించి పార్టీలు, వాటి నేతలు వ్యక్తులకు, మానవ సమాజానికి స్ఫూర్తి దాయకంగా ఉండాలని సూచించారు. పార్టీల అధినేతలు ప్రత్యేక చొరవతీసుకొని కింది స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పర్యావరణానికి నష్టం లేని విధంగా ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించుకొనేలా ప్రత్యేకంగా పిలుపునివ్వాలని విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం ఆయా పార్టీలపై ఎన్నికల సంఘానికి, న్యాయస్థానాలకు ఫిర్యాదు చేస్తామని కౌన్సిల్ అధ్యక్షులు హెచ్చరించారు.

## త్రిపుర గవర్నర్‌గా

# ఇంద్రసేన్

**హైదరాబాద్ :** రెండు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి, ఒడిశా గవర్నర్‌గా రఘుబర్ దాస్ లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నల్లు ఇంద్రసేనారెడ్డి తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నేత, రఘుబర్ దాస్ ఝార్ఖండ్ మాజీ సీఎం అని తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లు ఇంద్రసేనారెడ్డి సేవలు అందించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని సూర్యాపేట జిల్లా. మలక్‌పేట నుంచి గతంలో మూడు సార్లు బీజేపీ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన సేవలు గుర్తించిన పార్టీ అధిష్టానం ఉమ్మడి ఏపీ అధ్యక్షుడిగానూ బాధ్యతలు అప్పగించింది. 2022లో బీజేపీ చేరికలు, సమన్వయ కమిటీ ఛైర్మన్‌గా ఇంద్రాసేనారెడ్డి నియమితులయ్యారు. ఒడిశా గవర్నర్ గా నియమితులైన రఘుబర్‌దాస్ 2014 నుంచి 2019 వరకు ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. జాతీయ స్థాయిలో పార్టీకి ఉపాధ్యక్షుడిగా చేసిన అనుభవం ఆయన సొంతం.ఇంద్రసేనారెడ్డి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో నల్లు రాంరెడ్డి, హనుమాయమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుండి 1972లో ఎం.ఎస్.సి పూర్తి చేసి, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి 1975లో ఎం.ఫిల్ పూర్తి చేశారు. విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే రాజకీయాల పట్ల ఆసక్తి కలిగింది. దాంతో 1980లో భారతీయ జనతా పార్టీ (ఃఏఖ)లో చేరారు ఇంద్రాసేనా రెడ్డి. ఆయన 1983, 1985, 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్‌పేట్ నియోజకవర్గం నుండి మూడుసార్లు బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1996, 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ లోకసభ నియోజకవర్గం నుంచి, 2009లో మల్కాజ్‌గిరి లోకసభ నుంచి, 2014లో భువనగిరి లోకసభ స్థానానికి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిచెందారు. ఈ క్రమంలో ఆయన బీజేపీలో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేశారు.

**రేవంత్ పై ఇంద్రసేన్ ఫైర్** రేవంత్‌రెడ్డిపై త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు పనితీరు ఏంటో మోడీకి తెలుసరి ఇంద్రసేనారెడ్డి ఫైర్ అయ్యారు. రెడ్లకు తానే ప్రతినిధినని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్డినైన తనకు గవర్నర్ పదవి వచ్చిందనందుకు రేవంత్ రెడ్డి బాధ పడిపోతున్నారని మండిపడ్డారు. ఎంతసేపూ ఇతరులను ఇరకాటంలో పెట్టడమే రేవంత్ రెడ్డి పని అంటూ వ్యాఖ్యలు చేశారు. సొసైటీని డివైడ్ చేసుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రెడ్లకు తానే ప్రతినిధినని రేవంత్ ఓపెన్‌గా అనేకసార్లు చెప్పారన్నారని స్పష్టం చేశారు. మోడీ స్వయంగా ఫోన్ చేసి త్రిపుర గవర్నర్‌గా నియమిస్తున్నట్లు చెప్పారని.. తన సిన్సియారిటీ గురించి ఏపీ, తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. ఎవరు పనితీరు ఏంటో మోడీకి తెలుసన్నారు. ఎప్పుడు ఎవరికి ఏ బాధ్యతలు ఇవ్వాలో వారికి తెలుసని చెప్పుకొచ్చారు. గతంతో పోల్చితే మోడీ హయాంలో ఈశాన్య రాష్ట్రాలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయని నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.త్రిపుర గవర్నర్‌గా తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి నియమితులైన సంగతి తెలిసిందే. తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఆయనను గవర్నర్‌గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్‌గా నియమితులైన తర్వాత ఇంద్రసేనారెడ్డి తొలిసారి స్పందించారు. బీజేపీలో ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. గవర్నర్‌గా నియమితులైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. మలక్ పేట నియోజకవర్గ ప్రజలకు ఈ గుర్తింపు వస్తుందన్నారు. ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు.

# కుటుంబ పాలనకు చెక్ పెట్టండి

**వరంగల్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ బస్ యాత్రలో పాల్గొన్నారు. జయశంకర్ భూపాల్ పల్లిలో పర్యటించిన రాహుల్ గాంధీ బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. తెలంగాణలో ఇన్నేళ్లు కుటుంబ పాలన నడిచిందన్నారు. కేసీఆర్ ఆయన ఫ్యామిలీ భారీ అవినీతి పాల్పడిందని ఆరోపించారు. వారి అవినీతిని వేరే రాష్ట్రాలకు విస్తరించారని మండిపడ్డారు. ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం బాగుపడిందే తప్ప తెలంగాణ ప్రజలు బాగుపడలేదన్నార రాహుల్. అందుకే ఈ ఎన్నికలు దొరల తెలంగాణకు, ప్రజల తెలంగాణకు జరుగుతున్నవిగా అభివర్ణించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే ఈసారి కచ్చితంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఓడించేందుకు ప్రజలు సిద్ధమైనట్టు కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ ఎంత అవినీతికి పాల్పడినా బీజేపీ ప్రభుత్వం చూస్తూ ఉంటుందే కానీ విచారణ చేపట్టదని అన్నారు. సీబీఐ, ఈడీ సైలెంట్‌గా ఉంటాయన్నారు. తనపై మాత్రం 24 కేసులు పెట్టారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్‌ఎస్ ఎంఐఎం కలిసి పని చేస్తున్నాయని ఆరోపించారు రాహుల్. ఈ మూడు పార్టీలు కాంగ్రెస్‌ను టార్గెట్ చేశాయన్నారు. బీఆర్‌ఎస్‌కు, బీజేపీ, బీజేపీకి బీఆర్‌ఎస్ సపోర్ట్ చేసుకుంటున్నాయన్నారు. పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లుకు బీఆర్‌ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. అవినీతి కారణంగానే పదేళ్లుగా కేసీఆర్ ప్రజలకు దూరమవుతూ వస్తున్నారని అన్నారు. దేశంలో కుల గణన జరగాలని అభిప్రాయపడ్డారు రాహుల్ గాంధీ. దేశాన్ని నడిపిస్తున్న ఉన్నతాధికారుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఎంతమంది అని అడిగానని షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అందుకే కుల గణన జరగాల్సిన అవసరాన్ని గుర్తించామన్నారు.

# లారీ నిండా చీరలే

**హైదరాబాద్ :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ మార్గాల్లో రాజకీయ పార్టీలు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి. ఎక్కడికి ఎక్కడ పోలీసులు తనిఖీలు ఉంటుండడంతో డబ్బు మద్యం పంపిణీ కష్టమవుతుంది.. రూటు మార్చిన రాజకీయ పార్టీలు ఈసారి మహిళలను టార్గెట్ గా చేసుకున్నాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు.. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా ఈసారి బతుకమ్మ చీరలు పంపిణీకి సైతం బ్రేక్ పడింది. దీంతో ఎలాగైనా సరే మహిళలకు చీరలను చేర్చాలనుకున్న నేతలు దొంగ చాటుగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. వరంగల్ నుంచి హైదరాబాద్ కు ఒక లారీని మాట్లాడిన నేతలు.. చీరల స్టాక్ అంతా లారీలో సెట్ చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ కు గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ క్రమంలో సరిగ్గా హైదరాబాద్ లోకి లారీ ఎంటర్ కాగానే బాచుపల్లి వద్ద పోలీసులు అడ్డగించారు.వివరాలు అడగగా.. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కు లారీ వెళుతోందని డ్రైవర్ సమాచారం ఇచ్చాడు. లారీ ఫుల్ లోడుతో వెళ్తుండడంతో అనుమానం వచ్చిన పోలీసులు.. వెంటనే లారీని చెక్ పోస్ట్ వద్ద ఆపేసి తనిఖీలు చేశారు. ఈ క్రమంలో లారీ నిండా చీరలే కనిపించాయి. అయితే, ఆ చీరల లోడ్ ప్రగతి నగర్లో ఉన్న పంచవటి అపార్ట్మెంట్ కు వెళుతున్నట్టు పోలీసులు నిర్ధారించారు.వెంటనే లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రైవర్ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. వరంగల్ నుండి తీసుకువచ్చిన చీరల విలువ సుమారు కోటి రూపాయలకు పైగానే ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. లారీతోపాటు చీరలను బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే, దీని వెనక ఉన్న నాయకుల పేర్లు మాత్రం తెలియాల్సి ఉంది.

## జర్నలిస్టులకు బ్యాలెట్ ఓటు

**హైదరాబాద్ :** త్వరలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన, ఛత్తీస్‌గఢ్, మిజోరం రాష్ట్రాల శాసనసభ సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టలకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అయితే ఆరోజు జర్నలిస్టులు ఎన్నికల వార్తల సేకరణ విధుల్లో ఉండాలి. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నుంచి పాసులు పొందాల్సి ఉంటుంది. జర్నలిస్టలతో పాటు ఎన్నికలతో సంబంధం లేని 12 అత్యవసర సేవల రంగానికి చెందిన ఉద్యోగులు సైతం ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. చాలా మంది అత్యవసర సేవల రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి దూరంగా ఉంటున్నారు. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో వీరికి సైతం ఓటు హక్కు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఇప్పటివరకు కొంత మందికి మాత్రమే బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉండేది. వారిలో ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు(సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేవారు. అయితే ఈ సారి ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 40 శాతం, ఆపై వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్లకు పైబడిన ఓటర్లకు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనుంది. అలాగే జర్నలిస్టులు, ఎన్నికల విధులతో సంబంధం లేని అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులకు సైతం పోస్టల్ సదుపాయం కల్పిస్తోంది.జర్నలిస్టులు, అత్యవసర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. నోడల్ అధికారుల వద్ద ఫారం?12డీ అందుబాటులో ఉంచాలని కోరింది. బ్యాలెట్ ఓటు వేయదలిచిన వారు దానిని నింపి స్థానిక ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. అప్పటి నుంచి 5 రోజుల్లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోరుతూ 'ఫారం?12డీ' దరఖాస్తులను స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 7 నాటికి దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి చేరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తారు.కేంద్ర ఎన్నికల కమిషన్ పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పిస్తోంది. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ), పౌర సరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజు వార్తల సేకరణ కోసం ఎన్నికల సంఘం నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, అగ్నిమాపక శాఖ అధికారులు బ్యాలెట్ ఓటు వేయొచ్చు.

## కాంగ్రెస్‌కే దిక్కు లేదు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం.. కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరం అని ఆయన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అనేది గుర్తు పెట్టుకోవాలి.. కుంభకోణాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అంటూ మంత్రి విమర్శలు గుప్పించారు. మోడీ దయా దాక్షిణ్యాల మీద బతుకుతుంది గాంధీ కుటుంబం అని జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బోఫోర్స్ కేసులో పీకల లోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిది అంటూ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. గుజరాత్ ఎన్నికల్లో అటువైపు చూడకపోవడమే కాంగ్రెస్, బీజేపీల లాలూచీ రాజకీయాలకు నిదర్శనం.. తెలంగాణ ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేకనే నోటికి వచ్చిన అబద్ధాలు కాంగ్రెసోళ్లు చెబుతున్నారు.. ఇంతకీ, కాంగ్రెస్ నేతలకు జ్ఞానం, విజ్ఞానం, విచక్షణ లేదు.. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కాంగ్రెస్ బ్రతుకు నాశనం అయింది అని మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు.లక్ష కోట్ల అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదు? అని మంత్రి జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ గురించి మాట్లాడటం అంటే సూర్యుడి మీద ఉమ్మివేయడమే.. కేసీఆర్ వల్లే తెలంగాణ సస్యశ్యామలం.. పగటి దొంగలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి రాహుల్ అభాసుపాలు అయ్యాడు.. ఏ యాత్రను చివరి వరకు ముగించిన చరిత్ర రాహుల్ గాంధీకి లేదు అంటూ జగదీష్ రెడ్డి విమర్శించారు. ఏ యాత్రలు బీఆర్ఎస్ జైత్రయాత్రను అపలేవు.. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం అంటూ మంత్రి జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

## మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

**కథలాపూర్** :మున్నూరు కాపు కార్పోరేషన్ 50 వేల కోట్లతో ఏర్పాటు కోసం తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ మున్నూరు కాపు సంఘము రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు.గురువారం కథలాపూర్ మండల కేంద్రం లో అప్పటి మెట్ పల్లి ఎమ్మెల్యే కోమోరెడ్డి రాములు2005 లో మంజూరు చేయించిన స్థలంలో మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు.

మండల మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని దేవయ్య మాట్లాడారు.రాష్ట్రంలో ఉన్న 60 లక్షల మున్నూరు కాపులు వచ్చే ఎన్నికలలో తమ సత్తా చూపాలన్నారు.మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కోమోరెడ్డి జ్యోతక్క మాట్లాడుతూ తమ కుమారుడు కోమోరెడ్డి కరం కె కోరుట్ల కాంగ్రెస్ టిక్కెట్ ఖాయమని,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.తమ భర్త కోమోరెడ్డి రాములు మంజూరు చేయించిన స్థలం లో భూమి పూజ తాను చేయడం ఎంతో సంతోషంను ఇచ్చిందన్నారు.తెలంగాణ మున్నూరు కాపు సంగం రాష్ట్ర కార్యదర్శి,టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులాన్ని బీసీ ఏ గ్రూప్ లో చేర్చాలని ,రాజకీయ,ఆర్థిక,సామాజిక రంగాల్లో రాణించుటకు ప్రజా ప్రతినిధులు రాజకీయాల కతీతంగా కృషి చేయాలని కోరారు.

# చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ నిరాకరణ

## - రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు

అమరావతి (ప్రశ్న న్యూస్) మధ్యంతర బెయిల్ కోసం చేసిన ప్రయత్నం కూడా విఫలమైంది. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున ఇప్పుడు మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య ఆసక్తికరమైన వాదనలు జరిగాయి. చంద్రబాబుకు రెండు వారాల మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టుకు ఆయన తరఫున న్యాయవాది లూథ్రా విజ్ఞప్తి చేశారు. ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని అందుకే ఆయనకు ఇంటెర్మ్ బెయిల్ ఇవ్వాలని కోర్టులో వాదనలు వినిపించారు. దీనికి కౌంటర్‌గా వాదనలు వినిపించిన సీఐడీ తరఫున న్యాయవాది సుధాకర్ రెడ్డి.. మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించిందని తెలిపారు. ఆయన ఆరోగ్యం బాగాలేదని చంద్రబాబు లాయర్ సాల్వే సుప్రీం కోర్టుకు తెలిపారని అయినా మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించిందని వివరించారు. మరో పిటిషన్ సుప్రీం కోర్టులో తీర్పు రిజర్వ్‌లో ఉందని వివరించారు. సుప్రీంలో బెయిల్ పిటిషన్ ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నప్పుడు.. విచారణ చేయొద్దని హైకోర్టును తెలిపారు. సుప్రీంలో మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది నిజమేనా? అని లూథ్రాను హైకోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు. సుప్రీంలో చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి ఎలాంటి రిపోర్టులు అందజేయలేదన్నారు లూథ్రా. మధ్యంతర బెయిల్ ఇవ్వమని సుప్రీంలో మౌఖికంగా మాత్రమే అడిగామని వివరించారు. చంద్రబాబు ఆరోగ్యం సరిగ్గా లేదు కాబట్టే బెయిల్‌పిటిషన్‌పై వెంటనే విచారణ జరపాలన్నారు. చంద్రబాబు వ్యక్తిగత డాక్టర్‌తో పరీక్షలు జరిపేందుకు అభ్యంతరం ఉందా అని పొన్నవోలును జడ్జి అడిగారు.

### చంద్రబాబు రిమాండ్ పొడిగింపు

చంద్రబాబు రిమాండ్ ను విజయవాడలోని ఏసీబీ కోర్టు పొడిగించింది. మరో 14 రోజులు పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. నవంబర్ 1 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. చంద్రబాబును ఏసీబీ కోర్టు ముందు వర్చువల్‌గా అధికారులు హాజరు పరిచారు. చంద్రబాబుతో మాట్లాడిన జడ్జి.. ఆరోగ్యంపై అడిగి తెలుసకున్నారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ విషయంలో తనకు అనుమానాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. వాటిని వివరిస్తూ రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని న్యాయమూర్తి తెలిపారు. ఆలేఖను తనకు పంపించాలని అధికారులను ఆదేశించారు.

# జర్నలిస్టులకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కేంద్ర ఎన్నికల సంఘం జర్నలిస్టులకు శుభవార్త చెప్పింది. ఎన్నికల విధుల్లో ఉంటూ ఓటు హక్కు వినియోగించుకోలేకపోతున్న జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించింది. గతంలో పాత్రికేయులు ఓటు వేయాలంటే వీలు దొరకక పోవడం, ఒకవేళ వెళ్ళాలంటే విధులకు ఆటంకం కలిగే పరిస్థితులు ఏర్పడేవి. అందువల్ల మీడియా ప్రతినిధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ కావాలంటూ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞాపనలు చేస్తున్నారు. వాటికి స్పందించిన ఎన్నికల సంఘం ఎన్నికల విధులలో పాల్గొనే జర్నలిస్టులకు కూడా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు తెలంగాణ సహా ఎన్నికలు జరగబోయే నాలుగు రాష్ట్రాల్లో ని జర్నలిస్టులకు తొలిసారిగా ఈ అవకాశం కల్పిస్తూ ఈసి ఆదేశాలు జారీ చేసింది.

జర్నలిస్టుల తో పాటు ఇతర 12 విభాగాల ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. బీఎస్ యన్ఎల్, ఎఫ్సీఐ, ఎఎఐ, పీఐబీ, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్యరోగ్య శాఖ, పౌరసరాఫరాల శాఖ, హయర్ ఆర్టీసీ,వార్తల సేకరణ కోసం ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బంది తదితర శాఖల సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. వీరంతా నవంబర్ 7వ తేదీలోగా ఫారం-12డి ద్వారా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవాలి దీనివల్ల ఎన్నికల సమయంలో వార్తా సేకరణలో నిమగ్నమై ఉన్న లక్షలాది మంది జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా విధులకు ఆటంకం కలగకుండా వోటు వేసే అవకాశం కలుగుతుందని చెప్తున్నారు.కాగా పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం పలు జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జర్నలిస్టులలో కూడా ప్రభుత్వ గుర్తింపు పొందిన వారికి మాత్రమే ఈ అవకాశం కల్పించనున్నారు. రిజిస్టర్డ్ మీడియా సంస్థలో పని చేస్తు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ వర్తించనుంది. అందువల్ల మీడియాలో పనిచేస్తూ ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న వారంతా నవంబర్ 7వ తేదీ లోగా తమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫారం 12డి ద్వారా పోస్టల్ బాలెట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

# బైక్ ర్యాలీలో ప్రమాదం

## - మాజీ మంత్రి సురేఖకు గాయాలు

**వరంగల్** వరంగల్ జిల్లా భూపాలపల్లి లో కాంగ్రెస్ బైక్ ర్యాలీ లో మాజీమంత్రి కొండా సురేఖ కు ప్రమాదం తప్పింది. గురువారం నాడు జరిగిన బైక్ ర్యాలీలో ఆమె స్కూటి నడుపుతూ పాల్గొన్నారు. బైక్ ర్యాలీలో మరో బైక్ ను డీ కొట్టి సురేఖ క్రిందపడిపోయారు. ఘటనలో ఆమె తలకు, చేతికి గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను హన్మకొండ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సురేఖ, క్ ర్యాలీ లో బైక్ లు ఒకటికొకటి తాగడంతో ప్రమాదం జరిగిందని తెలిసారు.

# ఎమ్మెల్యే ప్రచారాన్ని అడ్డుకున్న గ్రామస్థులు

హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు చేదు అనుభవం అనుభవం ఎదురయింది. అక్కన్నపేట మండలంలోని మంచినీళ్ల బండ గ్రామంలో మొదటి ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ వచ్చారు. తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదంటూ గ్రామస్తులు అడ్డుకున్నారు.

# జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుకి నిరసన సెగ

**సంగారెడ్డి** జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుకి నిరసన సెగ తగిలింది. ఎన్నికల ప్రచారం కోసం కోహీర్ (మం) సిద్దాపూర్ తండాకు ఎమ్మెల్యే మాణిక్ రావు గురువారం వెళ్లారు. ఐదేళ్లలో గ్రామాల్లో ఎటువంటి పని చేయలేదని గెలిచిన తర్వాత ఎటు వెళ్లారని ఎమ్మెల్యేని గ్రామస్తులు నిలదీసారు. మళ్ళీ ఎన్నికలప్పుడు వస్తే ఎవరు ఓటేయరని ఎమ్మెల్యేకే నేరుగా చెప్పారు స్థానికులు. దాంతో, చేసేదేమిలేక అక్కడి నుంచి ఎమ్మెల్యే మాణిక్ రావు వెళ్లిపోయారు.

# "స్వలింగ సంపర్కుల వివాహాన్ని చట్టబద్ధంపై సుప్రీంకోర్టు తీర్పుపై గుండె పగిలింది

## - ట్విట్టర్ వేదికగా టాలీవుడ్ నటి మంచు లక్ష్మి

**హైదరాబాద్ :** స్వలింగ సంపర్కుల వివాహాన్ని చట్టబద్ధం పై టాలీవుడ్ నటి మంచు లక్ష్మి ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. "స్వలింగ సంపర్కుల వివాహాన్ని చట్టబద్ధం చేయడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు తీర్పుపై నిరాశతో తన గుండె పగిలిపోయిందని తెలిపింది. అన్ని రకాల ప్రేమలను స్వీకరించి.. మిగతా ప్రపంచానికి ప్రేమ గురించి బోధించే మన దేశానికి ఇది నిజంగా అవమానం. ఇతర దేశాల్లో స్వలింగ సంపర్కులు స్వేచ్ఛగా బ్రతుకుతున్నారు? మన దేశంలో వీరి వివాహాలను అంగీకరించలేమా?" అని మంచు లక్ష్మి ట్విట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.కాగా స్వలింగ సంపర్కులు (ఎల్జీబీటీక్యూఏ) సహజీవనం చేయటం నేరం కాదంటూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించేలా స్పెషల్ మ్యారేజ్ యాక్ట్, ఫారిన్ మ్యారేజ్ యాక్ట్‌లో మార్పులు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో 18 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుదీర్ఘ వాదనల తర్వాత తీర్పు వెలువడింది.

ఎల్జీబీటీల కోసం చట్టాలను మార్చటం కుదరదని ధర్మాసనం తేల్చిచెప్పింది. స్వలింగ సంపర్కుల వివాహాలకు చట్టబద్ధత కల్పించే అధికారం కోర్టులకు లేదని సుప్రీంకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలా? వద్దా? అనేది నిర్ణయించాల్సింది పార్లమెంటు మాత్రమేనని తేల్చిచెప్పింది. దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'స్వలింగ వివాహాల చట్టబద్ధత'పై ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తీర్పు వెలువరించింది.

# బీఆర్ఎస్ పార్టీలోకి జిట్టా బాలకృష్ణ రెడ్డి ?

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో యువజన సంఘాల నేత, తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు.

త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో జిట్టా బాలకృష్ణ రెడ్డి చేరనున్నట్లు సమాచారం. తన అనుచరులు, యువతతో కలిసి కారెక్కేందుకు జిట్టా సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# తెలంగాణలో ముఖాముఖి పోరు

గ్యారెంటీలకు ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం, 5వందలకే సిలిండర్, ప్రతి మహిళకు నగదు హామీలపై చర్చించుకుంటున్నారు. ఏకాభిప్రాయం ఉన్న 55 సీట్లకు అభ్యర్థులను ప్రకటించి దూకుడు పెంచింది కాంగ్రెస్. ప్రచారంలోనూ హస్తం పార్టీ ఏ మాత్రం తగ్గడం లేదు. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనంటూ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దీన్ని తిప్పికొట్టడంలో బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టడంలో విఫలం అయ్యాయన్న విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ నేతలు అంటున్నా, ప్రజలు మాత్రం నమ్మలేకపోతున్నారు. లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేస్తారంటూ బండి సంజయ్ కామెంట్లు చేశారు. అయితే ఇప్పటి వరకు కవితను అరెస్ట్ చేయలేకపోవడంతో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఏదో ఉందని ఓటర్లు నమ్ముతున్నారు.

### కాంగ్రెస్ నే టార్గెట్ చేస్తున్న బీఆర్ఎస్

తమ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ నేతలు విమర్శలు ఎక్కుపెట్టారు. వాటికి కొన్ని ఉదాహరణలకు చూపుతున్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామంటూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హామీ ఇస్తున్నారు. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను పిలిపించి ఎన్నికల ప్రచారంలో వేడి పెంచారు. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను చుట్టేస్తున్నారు. ప్రతి రోజు రెండు మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ సైతం ఎక్కువగా కాంగ్రెస్ పార్టీపైనే విమర్శలు చేస్తున్నారు. బీజేపీ గురించి అవసరం అయితేనే మాట్లాడుతున్నారు తప్పా పెద్దగా విమర్శలు, ఆరోపణలు చేయడం లేదు.

# నేను వదిలేద్దామనుకున్నా.. అది వదిలి వెళ్లడం లేదు

రాజకీయాలు నడిపినా అధిష్ఠానం జోక్యంతో మెత్తబడ్డారు.కాగా, తాను నాలుగోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు ఓ మహిళ అన్నారని, సీఎం పదవిని వదులుకోవాలని అనుకుంటున్నానని చెప్పాను కానీ ఈ పదవి నన్ను వదలడం లేదని గెహ్లాట్ వ్యాఖ్యానించారు. నవంబరు 25న రాజస్థాన్‌లో పోలింగ్ జరగనుండగా గెహ్లాట్, సచిన్ వర్గాల ఐక్యంగా ఉంచడానికి హైకమాండ్ ప్రయత్నిస్తూనే ఉంది. అయినాసరే ఎప్పటికప్పుడు విబేధాలు బయటపడుతున్నాయి,కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా విడుదల జాప్యంపై అడిగిన ప్రశ్నకు సీఎం స్పందిస్తూ ప్రతిపక్ష బీజేపీ మాత్రమే దానిపై చింతిస్తున్నదని అన్నారు. 'మేం పోట్లాడటం లేదు కాబట్టి వాళ్లు మనస్తాపానికి గురయ్యారు అందరి అభిప్రాయాలను పరిశీలించి అన్ని నిర్ణయాలూ తీసుకుంటున్నాం సచిన్ పైలట్ మద్దతుదారులతో కూడా మాట్లాడి వారికి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటున్నాను నిర్ణయాలు సజావుగా జరుగుతున్నాయి అందుకే బీజేపీకి మాత్రం సంతోషం లేదు' అని రాజస్థాన్ సీఎం విమర్శించారు.ఒకవేళ, సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరిస్తే ప్రత్యామ్నాయంగా వారి కంటే బలమైన అభ్యర్థిని పార్టీ ఎంపిక చేస్తుందని చెప్పారు. అంతేకాదు, పైలట్ వర్గం నుంచి టికెట్ ఆశించేవారి అవకాశాలపై పార్టీలో ఎటువంటి చీలిక లేదని తాను క్షమించు, మరచిపో మంత్రాన్ని అనుసరిస్తున్నానని స్పష్టం చేశారు. అంతకు ముందు పైలట్ సైతం తమ పార్టీ తిరిగి రాజస్థాన్‌లో కచ్చితంగా అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.రాజస్థాన్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య ప్రధాన పోటీ ఉంటుంది. అయితే, రెండు పార్టీలకు అంతర్గత కుమ్ములాట తలనొప్పిగా మారింది. ఇది ప్రతిపక్ష బీజేపీలో కొంచెం ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా వసుంధర రాజే సింధియా, కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ మధ్య ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. అయితే, రాజస్థాన్‌లో ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయం ఉంది. ఈసారి ఆ సంప్రదాయం కొనసాగుతుందా? కాంగ్రెస్ చరిత్రను తిరగరాస్తుందా? అనేది డిసెంబరు 3 తేలిపోనుంది.

# చంద్రబాబు పాలనంతా కుంభకోణాలమయం

అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేశారన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తు చేశారు. వాళ్లకు రావాల్సిన సున్నా వడ్డి వెసులుబాటును కూడా లేకుండా చేశారన్నారు. పొదుపు సంఘాలను డీఫాల్టర్‌లను చేశారని విమర్శించారు. నేడు వారిని లక్షాధికారులు చేస్తున్నామని చెప్పారు జగన్. బటన్ నొక్కి 2 లక్షల కోట్లకుపైగా నగుదను వారి ఖాతాల్లో వేస్తున్నామని వివరించారు. 31 లక్షల ఇళ్ల పట్టాలను మహిళలకు ఇచ్చామని చెప్పారు.చంద్రబాబు హయాంలో రాష్ట్రం ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు జగన్. అప్పుడూ ఇప్పుడు ఒకటే బడ్జెట్ అని కానీ మారింది ముఖ్యమంత్రేనన్నారు. అప్పట్లో గజదొంగల ముఠా రాష్ట్రాన్ని దోచుకుందని ఆరోపించారు. ఇప్పుడు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు పడుతోందని చెప్పారు. జాబు రావాలంటే బాబు రావాలంటూ చెప్పి ఓట్లు వేయించుకొని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. తమ హయంలో భారీగా ఉద్యోగాలను ఎస్సీ, ఎస్టీ బీసీలకు కల్పించామని తెలిపారు. పది కాదు, వంద కాదు, లక్ష కాదు, కోటి కాదు.. ఏకంగా రూ.2.38 లక్షల కోట్లు నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి పోతోందని జగన్ తెలిపారు. పొదుపు సంఘాలను నా అక్కచెల్లెమ్మలను చంద్రబాబు మోసం చేశారన్నారు. అప్పటి దాకా సున్నా వడ్డీ పథకం పథకం కూడా పూర్తిగా ఎత్తేశాడని.. అక్కచెల్లెమ్మలను ఇబ్బందుల పాలు చేస్తే వారికి తోడుగా ఒక మంచి అన్నయ్య, మంచి తమ్ముడు మళ్లీ మీ బిడ్డ రూపంలో ముఖ్యమంత్రి స్థానంలోకి వచ్చాడని తెలిపారు. చంద్రబాబు వల్ల నష్టపోయిన పొదపు సంఘాలకు వైయస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, అమ్మ ఒడి ద్వారా ఆదుకోగలిగాడు. అక్కచెల్లెమ్మలంతా ఏ గ్రేడ్, బీ గ్రేడ్ గా చెలామణీ అవుతున్నాయిమన్నారు.బ్యాంకు మేనేజర్లు అక్కచెల్లెమ్మలకు సెల్యూట్ కొట్టి లోన్లు ఇచ్చే కార్యక్రమాలు మీ బిడ్డ హయాంలో జరుగుతోందని జగన్ తెలిపారు. కనీసం పేద వాడికి ఇంటి స్థలం కూడా ఒక్క సెంటైనా ఇచ్చిన పాపాన పోలేదు. మళ్లీ అక్కచెల్లెమ్మలకు మంచి చేస్తూ 31 లక్షల ఇంటి పట్టాలు నేరుగా నా అక్కచెల్లెమ్మలకు ఇవ్వడం జరిగిందన్నారు. 10 వేలు కాదు, 20 వేలు కాదు, లక్ష కాదు.. ఏకంగా 31 లక్షల ఇంటి పట్టాలు ఇచ్చామన్నారు. కనీసం ఇంట్లో ముగ్గురు ఉన్నారనుకుంటే కోటి మంది ప్రజలకు ఇంటి పట్టాలు అందాయన్నారు. అందులో 22 లక్షల ఇళ్లు నిర్మాణంలో వేగంగా కడుతున్నామని సీఎం తెలిపారు. జాబు రావాలాంటే బాబు రావాలి అన్న మాటలు అప్పట్లో మాట్లాడారు. జాబు ఇవ్వకపోతే ఇంటింటికీ రూ.2 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఊదరగొట్టారు. కానీ ఏమీ ఇవ్వలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మొత్తం 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలంటే నాలుగేళ్ల పాలనలో 2.07 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. గతంలో ఏ పౌర సేవ కావాలన్నా పెన్షన్, రేషన్, ఏ పని కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ లంచాలు ఇచ్చుకుంటూ చెప్పులరిగేలా తిరుగుతూ అవస్థలు పడుతున్న రోజులు గుర్తుకొస్తున్నాయా? అని ప్రజల్ని సీఎం ప్రశ్నించారు. అప్పట్లో ఆరోగ్యశ్రీని ఎలా వదిలించుకోవాలని పరిపాలన సాగిందని ఇప్పుడు 1600 కొత్త వాహనాలు 104, 108 వాహనాలను కొనుగోలు చేసి ప్రతి పేదవాడికీ తోడుగా ఉండేట్లుగా ఏర్పాటు చేశామన్నారు. అప్పట్లో కేవలం 1000 రోగాలకు పరిమితమైన ఆరోగ్యశ్రీని 3,300 రోగాలకు విస్తరించామన్నారు. నెలకు రూ.5 వేల చొప్పున రెస్ట్ కోసం ఆరోగ్య ఆసరా కింద ఇస్తున్నామన్నారు. విలేజ్ క్లినిక్లు కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కనిపిస్తోంది. జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో జల్లెడ పడుతూ మందులు, టెస్టులు, చికిత్సలు ఉచితంగా చేయడం కోసం చేస్తున్న పాలన ఈ ప్రభుత్వంలోనే జరుగుతోందన్నారు. బైజూస్ కంటెంట్ తీసుకొచ్చాం. ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ ఈ తీసుకొచ్చాం. ఐబీ సిలబస్ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. చంద్రబాబు రాజధాని నగరం అని పేరు పెట్టుకున్నాడో, అక్కడ ఇళ్ల స్థలాలను ఇస్తే అడ్డు తగులుతూ కోర్టులకు వెళ్లి డెమోగ్రాఫికల్ ఇంబ్యాలెన్స్ వస్తుందని నిస్సిగ్గుగా పేద వాడికి ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దని కోర్టులకు వెళ్లారని ఆరోపించారు. పేద వాడు ఒకవైపు, పెత్తందారు మరొకవైపున ఉండి యుద్ధం జరగబోతోందన్నారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే అండగా ఉండాలని కోరారు.

# అభ్యర్థుల ఎంపికపై బీజేపీ కసరత్తు

మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, తెలంగాణ వ్యవహారాల బాధ్యులు సునీల్ భన్సల్, తరుణ్ చుగ్, ఎన్నికల ఇన్‌ఛార్జి ప్రకాశ్ జావడేకర్ సమావేశంలో పాల్గొన్నారు.

### ర్యాలీలు ఎక్కడెక్కడ నిర్వహించాలి

సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ఏయే నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేయాలి ? అభ్యర్థుల బలాబలాలు ఏంటి ? ఏ సామాజిక వర్గం ఓట్లు ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయి ? ప్రధాని మోదీతో పాటు అమిత్ షా, జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు పాల్గొనే ప్రచార ర్యాలీలు ఎక్కడ నిర్వహించాలన్న దానిపై కసరత్తు చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై చర్చించింది. నిజామాబాద్ లో ఏర్పాటు చేయనున్న పసుపు బోర్డుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అదే విధంగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయనున్న గిరిజన యూనివర్శిటీకి కేంద్ర మంత్రి వర్గం అమోదముద్ర వేసింది. పసుపు బోర్డు, గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చర్చించినట్లు తెలుస్తోంది.

### గజ్వేల్ నుంచి బరిలోకి ఈటల ?

గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేస్తుండటంతో అదే స్థానం నుంచి ఢీ కొట్టాలని ఈటల రాజేందర్ పట్టుదలగా ఉన్నారు. హుజురాబాద్ తో పాటు గజ్వేల్ నుంచి పోటీ చేసేందుకు ఈటల రాజేందర్ ఆసక్తి చూపిస్తున్నారు. కరీంనగర్ అసెంబ్లీ స్థానం నుంచి బండి సంజయ్, అంబర్ పేట నుంచి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఆర్మూరు నుంచి ఎంపీ ధర్మపురి అర్వింద్, మహబూబ్ నగర్ నుంచి మాజీ ఎంపీ ఏపీ జితేందర్ రెడ్డి, ధర్మపురి నుంచి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# వంద జన్మలెత్తినా సాధించలేరు

ప్రాజెక్టును సందర్శించండి. దేశ సాగునీటి రంగ చరిత్రలోనే అతి గొప్ప మానవ నిర్మిత ఇంజనీరింగ్ అద్భుతాన్ని చూసి తరించండి. సముద్రంలో కలుస్తున్న గోదావరిని ఒడిసిపట్టి బొట్టుబొట్టును ఎలా తెలంగాణ మాగాణాల్లోకి మళ్లిస్తున్నామో అర్థం చేసుకోండి' అని హితవు పలికారు కేటీఆర్. 'నీళ్లు పల్లమే కాదు, బలమైన సంకల్పం ఉంటే ఎత్తుకు ఎలా పరుగులు పెడతాయో తెలుసుకోండి. పాతాళంలో ఉన్న గోదావరి నీటిని ఆకాశానికి ఎత్తిపోసే బాహుబలి మోటర్ల బలాన్ని స్వయంగా బేరీజు వేసుకోండి. మొగులు వైపు చూసే దిగులు లేకుండా లక్షలాది మంది రైతులకు కొండంత ధీమా ఇచ్చిన కాళేశ్వరంపై పసలేని విమర్శలు ఇకనైనా మానుకోండి' అంటూ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా రాహుల్‌కు చురకలంటించారు.'కాంగ్రెస్ హయాం నాటి ఆకలి కేకల తెలంగాణ బీఆర్ఎస్ పాలనలో దేశం కడుపు నింపే అన్నపూర్ణగా ఎలా ఎదిగిందో కళ్లారా చూడండి చూసి నేర్చుకోండి అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో అన్నదాతను అరిగోస పెట్టినందుకు సాగునీటి కోసం నిత్యం సావగొట్టినందుకు తెలంగాణ రైతుకు బేషరతుగా క్షమాపణలు చెప్పండి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు. '80 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అని అర్థంలేని ఆరోపణలు చేసినందుకు అక్కడే గట్టిగా లెంపలేసుకోండి. కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం సాక్షిగా కాంగ్రెస్ చేసిన తప్పులకు, తెలంగాణ ప్రజలకు పెట్టిన తిప్పలకు కాళేశ్వరం జలాలను మీ నెత్తిపై జల్లుకొని పాప ప్రక్షాళన చేసుకోండి సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన స్వర్ణయుగాన్ని మీరు మరో వంద జన్మలెత్తినా సాధించలేరని ఇప్పటికైనా ఒప్పుకోండి' అని రాహుల్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

# తెలంగాణతో మాకు ప్రత్యేక బంధం

ఉద్యోగాలు వచ్చాయా.? అని నిలదీశారు. గ్యాస్ ధరలు పెంచి మోదీ ప్రభుత్వం పేదలపై భారం వేసిందని విమర్శించారు. కర్ణాటకలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని రాహుల్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవుతోందన్నారు.

### మాట నిలబెట్టుకుంటాం

ఆరు గ్యారెంటీలను అమలు చేసి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. సింగరేణి గనులను అదానీకి అమ్మే ప్రయత్నం జరిగితే అడ్డు పడతామని, సింగరేణి ప్రైవేట్ పరం కాకుండా ఆపుతామని హామీ ఇచ్చారు. సభలో కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీనియర్ నేతలు ఉత్తమ్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్మూర్ సభతో ముగింపు

మరోవైపు, శుక్రవారం నిర్వహించనున్న ఆర్మూర్ సభతో తెలంగాణలో రాహుల్ గాంధీ బస్సు యాత్ర ముగియనుంది. నిజామాబాద్ జిల్లాలో 2 నియోజకవర్గాల్లో ఆయన యాత్ర రద్దైంది. ఢిల్లీకి అత్యవసరంగా వెళ్లాల్సి ఉండడంతో నిజామాబాద్ సభ వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఆర్మూర్ సభ తర్వాత హైదరాబాద్ చేరుకోనున్న రాహుల్, శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయలు దేరనున్నారు.

# బీఆర్ఎస్‌కు టెన్షన్, ఎన్నికల బరిలో టీఆర్ఎస్

ఉపఎన్నికల సమయంలో పోటీలోకి దిగిన వివిధ ఇండిపెండెంట్ అభ్యర్థులకు కారు గుర్తుతో పోలి ఉన్న రోడ్డు రోలర్ లాంటి గుర్తులను ఈసీ కేటాయించింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి బీఆర్ఎస్ ఫిర్యాదు చేసినా లాభం లేకపోయింది. అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టులను బీఆర్ఎస్ ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌ను అదే పేరుతో కలిగి ఉన్న పార్టీ పేర్లు గుబులు పుట్టిస్తున్నాయి. టీఆర్ఎస్(తెలంగాణ రాష్ట్ర సమితి) పేరును బీఆర్ఎస్(భారత రాష్ట్ర సమితి)గా మార్చిన విషయం తెలిసిందే. దీంతో టీఆర్ఎస్(తెలంగాణ రాజ్య సమితి) పేరుతో సిద్దిపేట జిల్లా పొన్నాల గ్రామానికి చెందిన బాలరంగం పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పార్టీ పేరుకు ఈసీ కూడా గతంలో ఆమోదం తెలిపింది. రానున్న తెలంగాణ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ పోటీలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఎన్నికల సింబల్ కోసం ఈసీకి గతంలో దరఖాస్తు పెట్టుకుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేయనున్న కొత్త పార్టీలకు ఈసీ సింబల్స్ గురువారం కేటాయించింది.టీఆర్ఎస్ పార్టీకి వంట గ్యాస్ సిలిండర్ గుర్తును కామన్ సింబల్‌గా ఈసీ కేటాయించింది. బీఆర్ఎస్, టీఆర్ఎస్ పేరు ఒకేలా ఉండటం, టీఆర్ఎస్ కూడా పోటీ చేయనుండటంతో ఓటర్లు కన్‌ఫ్యూజ్ అయ్యే అవకాశముంటుంది. పేరు ఒకేలా ఉండటంతో ఒక పార్టీకి ఓటు వేయబోయి మరో పార్టీకి ఓటు వేసే ఛాన్సులు కూడా ఉంటాయి. దీంతో ఈ పరిణామం బీఆర్ఎస్‌కు కొత్త తలనొప్పిని తెచ్చిపెట్టింది. గతంలో ఎన్నికల సింబల్స్ వల్ల బీఆర్ఎస్ చిక్కులు ఎదుర్కోగా.. ఇప్పుడు ఏకంగా పేరు వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో పేరుపై కన్‌ఫ్యూజ్ కాకుండా ఏం చేయాలనే దానిపై బీఆర్ఎస్ సమాలోచనలు చేస్తోంది. టీఆర్ఎస్ పార్టీ విషయానికొస్తే బాలరంగం ఆ పార్టీని స్థాపించారు. ఆయన భార్య సర్పంచ్, జడ్పీటీసీగా పనిచేశారు. ఆయన కోడలు కూడా రాజకీయాల్లోనే కొనసాగుతున్నారు. బాలరంగం గతంలో కేసీఆర్‌తో కలిసి పని చేశారు. ఆ తర్వాత కేసీఆర్‌ను వ్యతిరేకించి బయటకు వచ్చారు. టీఆర్ఎస్ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేసుకుని అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఈ పార్టీ వల్ల వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు. పేరు ఒకేలా ఉండటం వల్ల ప్రజల్లో గందరగోళం ఏర్పడే అవకాశముంది. గతంలో ఎన్నికల గుర్తుల సమయంలో బీఆర్ఎస్ కోర్టులను ఆశ్రయించినా ఎలాంటి ఊరట లభించలేదు. ఎన్నికల గుర్తులు, పేర్ల అంశం ఈసీ విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుందని, తాము జోక్యం చేసుకోలేమని కోర్టులు తీర్పు ఇచ్చాయి. దీంతో మరోసారి కోర్టులను ఆశ్రయించినా బీఆర్ఎస్‌కు రిలీఫ్ దొరికే అవకాశం లేదు. మరి బీఆర్ఎస్ ఏం చేస్తుందో చూడాలి.

# ఏపీలో ఈ - చలానా స్కామ్

### విచారణతో వెలుగులోకి

ఈ కుంభకోణంపై డేటా సొల్యూషన్స్ నిర్వాహకుడు అవినాష్ ను సంజాయిషీ అడిగామని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు తెలిపారు. నిధుల దుర్వినియోగంపై వివరణ అడిగినట్లు చెప్పారు. డేటా సొల్యూషన్ ప్రతినిధి రాజశేఖర్ ను ప్రశ్నించినట్లు చెప్పారు. సరైన సమాచారం ఇవ్వకుండా అవినాష్ కాలయాపన చేశారని, అందుకే రాజశేఖర్ ను అరెస్ట్ చేసి విచారించగా, నిధుల దుర్వినియోగం చేసినట్లు అంగీకరించాడని వెల్లడించారు. ఈ క్రమంలో అవినాష్ ఆస్తుల విషయమై సబ్ రిజిస్ట్రార్ కు లేఖ రాశామని, ఆస్తుల క్రయ విక్రయాలు నిలిపేసేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. త్వరలోనే అవినాష్ ను పట్టుకుంటామని పాలరాజు స్పష్టం చేశారు.

### తెలంగాణలో కొత్త తరహా మోసం

ఇదిలా ఉండగా, తెలంగాణలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు తెరలేపారు. తాజాగా, ట్రాఫిక్ పోలీసులమంటూ ఫేక్ చలానాలు మెసేజ్ ల రూపంలో పంపిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. చలానాలపై 50 శాతం తగ్గింపు అంటూ ఆకర్షిస్తుండగా, నిజమేనని నమ్మిన చాలా మంది రూ.లక్షల్లో డబ్బు పోగొట్టుకుంటున్నారు. హైదరాబాద్ సహా వివిధ ప్రాంతాల్లో ఈ తరహా మోసాలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి సందేశాలు, ఫేక్ లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హెచ్చరిస్తున్నారు.

### మోసం ఇలా

నగరంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు వాహన యజమాని నెంబర్లకు చలానా వివరాలు సందేశాలుగా వస్తాయి. దీన్నే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ - చలానా పేరుతో ఫేక్ మెసేజస్ పెట్టి సగం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని సూచిస్తున్నారు. డబ్బు కట్టేందుకు లింక్ క్లిక్ చేయాలని చెబుతారు. సదరు లింక్ పై ఎవరైనా క్లిక్ చేస్తే మొబైల్ వ్యక్తిగత సమాచారం సహా మొత్తం డేటా వారి చేతుల్లోకి వెళ్లిపోతుంది. అలాంటి లింక్స్ పై క్లిక్ చేస్తే మొబైల్ హ్యాక్ కావడం సహా కొన్ని యాప్స్ కూడా తెలియకుండా డౌన్ లోడ్ అయిపోతాయి. తద్వారా సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతా వివరాలు తెలుసుకుని డబ్బంతా దోచేసే అవకాశం ఉంది. కొన్నిసార్లు మొబైల్ లోని ఫోటోలు, వ్యక్తిగత వివరాలు సేకరించి బెదిరించి మరీ డబ్బు కొట్టేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### ఫిర్యాదు చేయండిలా

నకిలీ ఈ - చలానాల పేరుతో వచ్చిన మెసేజ్ లను నమ్మి డబ్బు పోగొట్టుకున్న వారు 1930 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద నకిలీ మెసేజ్ లు వస్తే, వాటిని ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 8712672222 కు పంపి కంప్లైంట్ చేయాలని స్పష్టం చేశారు. పట్టణాల్లో ఎవరైనా వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తే వారికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలానా మెసేజ్ వస్తుంది. అలా కాకుండా ఎవరికైనా ఫేక్ మెసేజ్ వచ్చినట్లు అనిపిస్తే పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని 'ఈ-చలానా' వెబ్ సైట్ లో తనిఖీ చేసుకోవాలని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అక్కడ ఉంటే అందులోనే నగదు చెల్లించొచ్చని పేర్కొంటున్నారు. ఫేక్ లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తింపు లేని యాప్స్ డౌన్ లోడ్ చేసుకోకూడదని సూచిస్తున్నారు.

# దీని అర్థం... సమంత ఆరోగ్యం మెరుగుపడుతోందనేనా?



దక్షిణాది టాప్ సినీ హీరోయిన్లలో ఒకరైన సమంత మయోసైటిస్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్న సంగతి తెలిసిందే. దీని కారణంగా ఆమె సినిమాలకు ఏడాది పాటు బ్రేక్ ఇచ్చింది. కొత్త సినిమాలను ఒప్పుకోలేదు. ఇదే సమయంలో ఇతర సినిమాల కోసం తీసుకున్న అడ్వాన్సులను కూడా వెనక్కి ఇచ్చేసింది. ప్రస్తుతం తన వ్యాధికి సమంత అమెరికాలో చికిత్స తీసుకుంటోంది. సమంత ఆరోగ్యం గురించి రకరకాల వదంతులు వస్తున్నాయి. ఇటీవల కొంత కోలుకున్న సమంత అనారోగ్యం మళ్లీ తిరగబెట్టిందని కొందరు ప్రచారం చేస్తున్నారు. మరోవైపు త్వరగా కోలుకోవడం కోసం సమంత తాను తీసుకునే ఆహారంలో కూడా మార్పులు చేసుకుందట. డాక్టర్ల సలహా మేరకు తనకు ఇష్టమైన కొన్ని ఆహారపదార్థాలకు దూరంగా ఉంటోందట. బంగాళాదుంప, నట్స్, గుడ్లు, పాలు వంటి పదార్థాలను తీసుకోవడం లేదట. తనకు ఇష్టమైన బ్రెడ్, బటర్, జామ్ లను కూడా సమంత దూరంగా పెట్టింది. అయితే ఇప్పుడు వాటిని మళ్లీ తీసుకుంటోందట. ఈ విషయాన్ని ఆమే స్వయంగా ఇన్స్టా ద్వారా వెల్లడించింది. దీంతో, సమంత కోలుకుంటున్నట్టే ఉందని ఆమె అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ప్రస్తుతానికి అలాంటి

# ఆలోచన లేదు

## - శృతిహాసన్



విశ్వనాయకుడు కమల్‌హాసన్ కూతురిగా సినిమాల్లో ఎంట్రీ ఇచ్చినా.. స్వతహాగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకుంది శ్రుతీహాసన్ అంతే కాదు సంగీత దర్శకురాలిగా గాయనిగా రాణిస్తూ, మల్టీ టాలెంటెడ్ పర్సన్ అనిపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే శ్రుతీ తరచూ అభిమానులతో టచ్లో ఉంటారు. తాజాగా శ్రుతీహాసన్‌కు సంబంధించి ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఆమె రాజకీయ రంగం ప్రవేశంపై ఆసక్తికరంగా ఉందనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై పలు సందర్భాల్లో క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా మరోసారి ఇదే ప్రశ్న శ్రుతీకి ఎదురైంది. కోయంబత్తూర్‌లో ఓ వేదికపై మీడియాతో మాట్లాడుతుండగా ఓ విలేకరి రాజకీయాలపై ఆసక్తి గురించి ప్రస్తావించారు. దీనికి శ్రుతీ సమాధానమిచ్చారు. ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచన లేదని చెప్పారు. సినిమా, నటన ఇవే తనకు ఆసక్తికర విషయాలని చెప్పారు.ప్రస్తుతం శ్రుతీహాసన్ తెలుగు, తమిళ, హిందీ భాషల చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రభాస్ సరసన నటించిన 'సలార్' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. అంతే కాదు 'ది ఐ' అనే హాలీవుడ్ చిత్రంలోనూ అవకాశం అందుకొంది శ్రుతి. దీని గురించి ఆమె మాట్లాడుతూ "భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రమిది. అయితే నాకు చిన్న, పెద్ద సినిమాలనే తేడా లేదు. మంచి కథను ప్రేక్షకులకు అందించాలి. నటిగా అదే నా లక్ష్యం. తాజాగా నేను చేసిన మ్యూజిక్ ఆల్బమ్‌ను త్వరలో విడుదల చేస్తాను" అని శ్రుతీహాసన చెప్పారు.

# లియో సినిమాకు ముగ్గురు భామలు




తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది కీర్తిసురేశ్. ఈ భామతోపాటు రెండు భాషల్లో మంచి క్రేజ్ ఉన్న తారల్లో ముందువరుసలో ఉంటారు ఐశ్వర్యలక్ష్మి, కల్యాణి ప్రియదర్శన్. ఎప్పుడూ ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే ఈ ముగ్గురు హీరోయిన్లు సరదాగా సినిమాకెళ్లారు. ఇంతకీ వీళ్లంతా ఏ సినిమా వెళ్లారనే కదా మీ డౌటు. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటించిన లియో. ఈ చిత్రం నేడు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. చెన్నైలోని వెట్రి థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షోకు వెళ్లారు. ఈ సందర్భంగా థియేటర్‌లో సీట్లలో కూర్చొని సెల్ఫీ దిగారు. ఇప్పుడీ సెల్ఫీ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. విజయ్ క్రేజ్‌కు ఫిదా అయ్యే వారిలో సెలబ్రిటీలు కూడా ఎక్కువే ఉంటారని.. తాజా సెల్ఫీతో మరోసారి రుజువు చేస్తున్నారు ముగ్గురు హీరోయిన్లు.కీర్తిసురేశ్ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది. ఈ సినిమాలన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి. కళ్యాణి ప్రియదర్శన్ మలయాళంలో రెండు సినిమాలు, తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది. ఈ ఏడాది కింగ్ ఆఫ్ కొత్త, పొన్నియన్ సెల్వన్ 2 చిత్రాల్లో మెరిసింది ఐశ్వర్య లక్ష్మి. ఈ భామ కొత్త సినిమా ఏం ప్రకటించలేదు.



# జూ॥ఎన్టీఆర్‌కు దక్కిన అరుదైన గౌరవం

ఆర్‌ఆర్‌ఆర్'లో కొమురం భీమ్ పాత్రతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టైగర్ ఎన్టీఆర్. ఇప్పుడు తారక్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆస్కార్ యాక్టర్స్ బ్రాంచ్‌లో సభ్యత్వం సాధించారు. నెట్టింటి ఈ వార్త వైరల్ అవుతోంది. అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ ఆర్ట్స్ కొత్త సభ్యులను ఎంపిక చేసింది. అందులో ఎన్టీఆర్ పేరును అధికారికంగా ప్రకటించింది. 'డెడికేషన్ కలిగిన నటీనటులు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమందిని ఆకర్షించారు. తెరపై తన నటనతో అభిమానులను సొంతం చేసుకున్నారు. అద్భుతమైన నటనతో పాత్రలకు ప్రాణం పోశారు. అలాంటి గొప్ప నటీనటులను 'యాక్టర్స్ బ్రాంచ్'లోకి ఆహ్వానిస్తున్నాం' అని అకాడమీ ఇనస్టాగ్రామ్ వేదికగా పేర్కొంది. తారక్‌తోపాటు మరో నలుగురు హాలీవుడ్ నటులకు కూడా ఇందులో స్థానం కల్పించింది.

దీంతో సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు తారక్‌కు అభినందనలు చెబుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర'లో చిత్రంలో నటిస్తున్నారు. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మొదటి భాగం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇందులో ఎన్టీఆర్ సరసన జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ విలనగా కనిపించనున్నారు. దీనితో పాటు హృతిక్ రోషన్‌తో కలిసి 'వార్2'లో ఎన్టీఆర్ నటిస్తున్న విషయం తెలిసిందే!

# ప్రతి సీన్‌ను ఆస్వాదిస్తున్నా : విశాల్

మార్క్ ఆంటోనీ సూపర్ హిట్ సక్సెస్‌ను ఫుల్‌గా ఆస్వాదిస్తున్నాడు విశాల్. సినిమా సక్సెస్‌తో ఫుల్ జోష్‌మీదున్న ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం విశాల్ 34తో బిజీగా ఉన్నాడు. మేకర్స్ ఇప్పటికే విశాల్ 34 అనౌన్స్ మెంట్ పోస్టర్‌ను షేర్ చేయగా.. చుట్టూ గన్స్, కత్తులు కనిపిస్తూ.. మధ్యలో స్టెతస్కోప్ ఉన్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ.. మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది విశాల్ టీం. చివరి షాట్.. వర్షం రూపంలో దేవుడి ఆశీస్సులు అందించాడు. హరి సార్ డైరెక్షన్‌లో కరైకుడిలో సుదీర్ఘమైన రెండో షెడ్యూల్‌ను పూర్తి చేయడం జరిగింది. టీజర్, ఫస్ట్ లుక్ త్వరలోనే.. అంటూ లొకేషన్‌లో తీసిన స్టిల్‌ను షేర్ చేశాడు విశాల్. మొత్తానికి ఒకేసారి షూటింగ్‌తోపాటు టీజర్, ఫస్ట్ లుక్ న్యూస్ షేర్ చేసి అభిమానులను ఖుషీ చేస్తున్నాడు విశాల్. రీసెంట్‌గా తమిళనాడులోని తూతుకూడిలో విశాల్ 34 ఇంటెన్స్ క్లైమాక్స్‌ను షూట్ చేస్తున్నట్టు మేకర్స్ అప్‌డేట్ ఇచ్చారని తెలిసిందే. స్టంట్ మాస్టర్ కనల్ కన్నన్‌తో విశాల్ దిగిన స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తోంది.

ఒకే ఫోటోలో ముగ్గురు మల్టీ టాలెంటెడ్ డైరెక్టర్లతో నిలబడటం చాలా అరుదు .. ఎప్పటికీ గుర్తుంచుకోవాలి.. అంటూ సెట్స్‌లో సముద్రఖని, గౌతమ్ మీనన్, హరితో దిగిన ఫొటోను షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అంతేకాదు మరో ప్రాజెక్ట్ తుప్పరివాలన్2 అప్‌డేట్ కూడా అందించాడు విశాల్. మాస్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న విశాల్ 34 చిత్రానికి హరి దర్శకత్వం వహిస్తున్నాడు. భరణి, పూజ సినిమాల తర్వాత హరి డైరెక్షన్‌లో విశాల్ నటిస్తోన్న మూడో సినిమా కావడం విశేషం. హరి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్-జీ స్టూడియోస్ బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.



# బాలయ్య యాక్షన్ సీన్లతో థియేటర్ దద్దరలిల్సాందే..!



"అడవి బిడ్డ నేలకొండ భగవంత్ కేసరి ఈ పేరు శానా ఏళ్లు గుర్తుంటాది' అంటూ టీజర్‌తో విపరీతంగా ఆకట్టుకున్నారు నందమూరి బాలకృష్ణ. ట్రైలర్ అయితే మరో లెవల్ . గత చిత్రాల మాదిరి కాకుండా డిపరెంట్ లుక్, మ్యానరిజంతో కనిపించారు బాలయ్య. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. ఇందులో కాజల్ కథానాయిక. శ్రీలీల కీలక పాత్ర పోషించింది. అర్జున్ రాంపాల్ ప్రతినాయకుడు. అనిల్ కామెడీకి బాలయ్య మాస్ ఎలిమెంట్స్ కలిస్తే థియేటర్ దద్దరిల్లిపోవాల్సిందే. భారీ అంచనాల మధ్య శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చింది. మరి ఈ చిత్రం ఎలా ఉంది.. సోషల్ మీడియాలో నెటిజన్లు ఏమనుకుంటున్నారు అన్నది చూద్దాం. ఓవర్సీస్‌లో ప్రీమియర్ చూసిన కొందరు 'బ్రో ఐ డోంట్ కేర్'... సినిమా సూపర్‌హిట్ అని అభిప్రాయ పడుతున్నారు. ఇది టిపికల్ బాలయ్య స్టైల్ సినిమా కాదు. అలాగే అనిల్ తరహా కథ కూడా కాదు. దర్శకుడు తన ఫార్ములాను పక్కనపెట్టి డీసెంట్ కమర్షియల్ సినిమా తీశాడు. అయితే సినిమాలో కొన్ని ఐడియాలు, భావోద్వేగాలు వర్కవుట్ కాలేదు. యాక్షన పార్ట్‌కు మాత్రం మేజారిటీ ఓట్లు పడతాయి. యాక్షన సీన్స థియేటర్ దద్దరిల్లాల్సిందే" అని ఓ నెటిజన తన అభిప్రాయాన్ని రాసుకొచ్చాడు. సినిమాను తప్పకుండా ఎంజాయ్ చేయొచ్చు. కొత్త బాలయ్యను చూస్తాం, ఇంటర్వెల్ సీన అదిరింది అని మరో నెటిజన రాసుకొచ్చాడు.

# అసలే పాత భవనం
# పైన రెండు అంతస్తుల అక్రమ నిర్మాణం

**- బేగంపేట్ సర్కిల్ లో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు**
**- చోద్యం చూస్తున్న జిహెచ్ఎంసి అధికారుల వైనం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల పరంపర కొనసాగుతుంది. లంచాలే ధ్యేయంగా బేగంపేట సర్కిల్ అధికారులు తమ విధులను నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. సింధీ కాలనీ డిమ్మి పాన్ షాప్ ప్రక్క వీదిలో పాత భవనం పైన ఎటువంటి అనుమతులు లేకుండా మరో రెండు అంతస్తుల నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనం శిథిలావస్థకు చేరిన స్థితిలో కనిపిస్తుండగా అటువంటి భవనంపై మరో రెండు అంతస్తులు నిర్మాణం చేపట్టడం అనేక విమర్శలకు తావిస్తుంది. ఈ భవన నిర్మాణానికి చైన్ మన్ ల చేతివాటం ఉందని వారు ఆరోపిస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి ప్రభుత్వం ఇస్తున్న జీతాలు సరిపోవడం లేదని ఇటువంటి అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తూ అక్రమార్జనకు పాల్పడడం ద్వారా ఇటు ప్రజలకు, ప్రభుత్వానికి ద్రోహం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణానికి ప్రజా ప్రతినిధి అండ ఉందని చెప్పి ప్రజలకు భయభ్రాంతులకు గురిచేయడం పట్ల అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో నిబంధనలు పాటించకుండా నిర్మాణం జరిగిన భవనాల్లో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం, అస్తి నష్టం జరిగిన ఇంకా బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మెల్కొనక పోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ భావన విషయంపై జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ను కలిసి మెమొరాండం ఇస్తామని స్థానికులు తెలుపుతున్నారు. అయినప్పటికీ చర్యలు తీసుకోకపోతే కమిషనర్, మున్సిపల్ శాఖ మంత్రికి ట్వీట్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.



# లంచాలు తీసుకున్నారు
# ఏసీబీకి దొరికారు

- హయత్ నగర్ జీహెచ్ఎంసిలో ఏసీబీ సోదాలు
- నగదు తీసుకుంటు పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ అధికారి ఉమాదేవి
- అవినీతి తిమింగళాలను వలవేసి చిన్న వాళ్లను పట్టుకుంటున్న ఏసిబి అధికారులు
- గత కొన్ని రోజులుగా రెవెన్యూ, జిహెచ్ఎంసి లో దాడులు ఫూల్
- టౌన్ ప్లానింగ్ విభాగంలో భారీగా పెరిగిన అవినీతి



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** నగరం విస్తరిస్తూ,విశ్వనగరం గా మారుతుందని పలు వేదికల్లో గొప్పలు చెప్పుతూ మైక్లో ఊదరకొడుతారు రాజకీయ నాయకులు.గత కొన్నేళ్ల క్రితం మున్సిపల్ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అర్బన్ లో ఉండే జీహెచ్ఎంసీ వరకు ఎలాంటి అవినీతి ఆరోపణలు అధికారులపై వస్తే ఉపేక్షించేది లేదంటూ వార్నింగ్ ఇచ్చిన మంత్రి.సామాన్యుడు రూపాయి రూపాయి కూడబెట్టి సొంత ఇంటి కళ నిజం చేసుకోవడం కోసం నిర్మాణ అనుమతి కోసం అర్జీ పెట్టుకుంటే పక్షం రోజుల్లో అనుమతి మంజూరు చేయాలని కొత్త చట్టం చేశారు కేటీఆర్. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా అధికారుల్లో ఆశ చావక అర్ధం లేని కొరివిలు పెడుతూ అమాయకులను బెదిరిస్తూ వాళ్ళు ఆశించింది ఇచ్చే వరకు చుక్కలు చూపిస్తున్నారు.ఈ నేపథ్యంలో హయత్నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గుర్రంగూడా లో ఓ ఇంటి నిర్మాణం కోసం సర్కిల్ కార్యాలయంలో అనుమతి కోసం అర్జీ పెట్టుకున్న జక్కిడి సుధాకర్ రెడ్డి.గత మూడు నెలలుగా అధికారుల చుట్టూ ప్రదక్షణాలు చేసిన అనుమతి ఇవ్వకపోగా, వివిధ కారణాలతో కృత్రిమ సమస్యలు సృష్టిస్తూ మానసిక ఇబ్బదులకుగురించేశారు.సదరు వ్యక్తి విషయం అర్ధంకాక టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఉమా ప్రవర్తన పట్ల అనుమానంతో పొరుగు సేవల సిబ్బంది చైన్ మెన్ లక్షణ్ ను సంప్రదించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అధికారులకు చేయి తడపందే ఇంటి నిర్మాణ అనుమతి వస్తాయా,"జర మేడంను చూసుకో రాదే.. అంటూ లక్షణ "ఉచిత సలహా ఇచ్చాడు.జక్కిడి సుధాకర్ రెడ్డికి అర్థం కాక అన్న "జర" అంటే మీ పరభాషా లో ఏమిటీ దాని అర్థం అని అడుగగా ఏముందే కేవలం రెండు లక్షలు మాత్రమే సమర్పించు అనగానే సదరు వ్యక్తి ఆవకయ్యారు. చేసేదేమి లేక బాధ్యత గల పౌరుడిగా అవినీతిని ప్రోత్సహించికుండా ఏసీబీ ని ఆశ్రయించి వాస్తవాలు వెల్లడించారు.పిర్యాదును స్వీకరించిన ఏసీబీ డీఎస్పీ మాజీత్ అలీ. పక్కా వ్యూహంతో ఏసీబీ అధికారులు హయత్నగర్ జిహెచ్ఎంసి సెక్షన్ లో టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ ఉమాదేవి నగదు తీసుకుంటూ ఏసీబీ కి రెడ్ హ్యాండ్ గా దొరికిపోయారు. సంఘటన స్థలంలో ఏసీబీ అధికారులు పంచనామా నిర్వహించి నగదును స్వాదినం చేసుకోవడంతో పాటు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.అనంతరం అదుపులోకి తీసున్న ఇద్దర్ని ఏసీబీ కోర్టు ఒకటవ అదనపు న్యాయ మూర్తి ముందు హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ మజీద్ అలీ



వివరించారు.అధికారులు వారి విధులు సక్రమంగా నిర్వర్తించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే ఏసిబి టూల్ ఫ్రీ నెంబర్ కుఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని, అలాగే వారిచ్చిన సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు ఏసిబి అధికారులు.

# వలసల వరద
# మంచికా, ముంచుటకా.?

- ఎన్నిలముందు చేరకల వరదతో కాంగ్రెస్ ఉక్కిరిబిక్కిరి
- బీఆర్ఎస్ లో టికెట్లు ఆశించి భంగ పడ్డ వారు కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు
- కొత్తగా చేరిన వారికి టికెట్లిస్తే దశాబ్దాల పాటు జండా మోసిన వారి పరిస్థితేంటి
- ముందు ముందు ఎదురయ్యే అసమ్మతిని కాంగ్రెస్ ఎలా పరిష్కరించుకుంటుంది

**హైదరాబాద్ (సిటీ బ్యూరో- ప్రశ్న న్యూస్)**

మరి కొన్ని రోజులలో జరగనున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తుండడంతో వలసల జోరు కొనసాగుతుంది. బీఆర్ఎస్‌లో టికెట్ ఆశించి బంగపడ్డ నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరుతున్నారు.దీంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లో మంచి ఊపు కనిపిస్తుండగ ఎన్నికల వేళ కాంగ్రెస్ లో చేరికలు ఊపుందుకున్నాయి.

అసంతృప్త నేతలు చాలా మంది చూపు ఇప్పుడు కాంగ్రెస్ వైపే ఉండడం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ సీనియర్ నేతలు కొందరు హస్తం గూటికి చేరుతున్నారు. కాంగ్రెస్‌లో చేరుతున్న జాబితాలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు. బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఖరారు చేసుకున్నారు. బీఆర్ఎస్ టికెట్ ఆశించి భంగపడ్డ బాపురావు హస్తంతో చెలిమి చేయనున్నారు. ఇక మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు కూడా పీసీసీ చీఫ్ రేవంత్‌తో భేటీ అయ్యారు. టికెట్ హమీతో కాంగ్రెస్‌లో చేరేందుకు వారంతా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, మాదాపూర్ కార్పోరేటర్ జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు

. శేరిలింగంపల్లి కాంగ్రెస్ టికెట్ జగదీశ్వర్ గౌడ్‌కు కేటాయించారనే ప్రచారం సాగుతోంది. వీరే కాకుండా పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. నల్గొండ మున్సిపాలిటి వైస్ చైర్మన్‌తో పాటు నలుగురు కౌన్సిలర్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువ కప్పుకున్నారు. దీంతో పాటు కోదాడ, హుజుర్ నగర్ నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ అసంతృప్త నేతలు, మున్సిపల్ చైర్మన్లు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డితో టచ్‌లో ఉన్నారట. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, శశిధర్ రెడ్డి వంటి అసంతృప్త నేతల ఇళ్లకు వెళ్లి మరీ ఉత్తమ్ చర్చలు జరిపి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.ఇంకా కొంతమంది నేతలు టికెట్లు ఆశిస్తు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఆయా నేతలతో హస్తం నేతలు చర్చలు జరుపుతున్నారు.

అన్ని కుదిరితే బీఆర్ఎస్, బీజేపీ సీనియర్లు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తుంది. అయితే చేరబోయే నాయకుల విషయంలో హస్తం నేతలు గోప్యత పాటిస్తున్నారు. చేరికలపై క్లారిటి వచ్చేంత వరకు నేతల పేర్లను బయటకు పొక్కనీయడం లేదు.

మొత్తంగా చేరికలతో కాంగ్రెస్‌లో ఉత్సాహం పెరుగుతోంది. అయితే కొత్తగా చేరే నేతలకు టికెట్లు ఇస్తే ఓట్లు పడతాయా, ఆయా స్థానాల్లో ఎప్పట్నుంచో పార్టీని నడిపిస్తున్నవారు ఊరుకుంటారా, అసమ్మతిని చల్లార్చేందుకు కాంగ్రెస్ ఏం చేస్తుంది అన్నది ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. ముందు ముందు హస్తం పార్టీ భావితవ్యం ఎలా మారనుందో వేచిచూడాల్సిందే.

# బీజేపీ మొదటి జాబితా
# ఎప్పుడు.?

**- పొత్తుల చర్చల కారణంగా వాయిదా వేస్తారా.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ బీజేపీ మొదటి జాబితా కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. బీజేపీ ఎలక్షన్ కమిటీ ఢిల్లీ సమావేశం అయి తొలి జాబితాను ఖరారు చేస్తారని భావిస్తున్నారు. తొలి విడతలో 38 మంది అభ్యర్థులతో జాబితా విడుదల చేయాలని ఆ పార్టీ భావించింది. అందులో సింగిల్ నేమ్‌తో 21 మంది అభ్యర్థులను పార్టీ ఫైనల్ చేసినట్లు సమాచారం. మిగతా స్థానాల్లో ఒక్కో సెగ్మెంట్‌కు ఇద్దరి పేర్లను అధిష్టానానికి పంపినట్లు చెబుతున్నారు. అయితే ఎలక్షన్ కమిటీ మీటింగ్ జరుగుతుందాలేదా అన్నదాని ఇంకా స్పష్టత రాలేదు.

## సీనియర్ నేతలందరూ పోటీ చేయబోతున్నారా.?

తెలంగాణ ఎన్నికల్లో సీనియర్లు అందరూ పోటీ చేసే అవకాశం ఉంది. అంబర్ పేట అసెంబ్లీ నుంచే కిషన్ రెడ్డి బరిలోకి దిగనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే కిషన్ రెడ్డి కార్యకర్తలకు స్పష్టత ఇచ్చారు. ఈ సారి ఎన్నికల్లో కే. లక్ష్మణ్ దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ముషీరాబాద్ నుంచి కొత్త వారికి ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నగర శివారు ప్రాంతాలపై కాషాయ నేతలు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఎల్బీనగర్‌పై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆసక్తి చూపుతున్నట్లు తెలిసింది. ఇబ్రహీంపట్నంపై బూర నర్సయ్యగౌడ్ ఆసక్తి చూపుతున్నారు. రెండు స్థానాల్లో పోటీ చేస్తానని ఇప్పటికే ఈటల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఇక కామారెడ్డి నుంచి అర్వింద్, గజ్వేల్‌లో ఈటల రాజేందర్, సిరిసిల్లలో బండి సంజయ్ పోటీ అంశంలో క్లారిటీ రావాల్సి ఉంది.

## బలమైన అభ్యర్థుల కోసం ఎదురు చూస్తారా ?

కాంగ్రెస్ ఇప్పటికే 55 మందితో ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసింది. ఈనెల 20 తర్వాత సెకండ్ లిస్ట్ ప్రకటించే అవకాశముంది. అయితే కాంగ్రెస్ సెకండ్ లిస్ట్ విడుదల చేసిన తర్వాత బీజేపీ తమ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేస్తే బెటర్ అనే ఆలోచనలో స్థానిక నేతలున్నారని తెలిసింది. కాంగ్రెస్ ఫస్ట్, సెకండ్ లిస్టుల్లో టికెట్ రాని అసంతృప్తులను బీజేపీలో చేర్చుకోవాలని రాష్ట్ర నాయకత్వం ప్లాన్ చేసినట్లు సమాచారం. అయితే బీజేపీ లిస్ట్ కోసం ఆశావహులు, పార్టీ శ్రేణులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి.

## పొత్తులపైనా డైలమా

మరో వైపు కలసి పని చేసే అంశంపై జనసేన పార్టీతో బీజేపీ సంప్రదింపులు జరుపుతోంది. అదే సమయంలో తెలుగుదేశం పార్టీతోనూ మాట్లాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో టిక్కెట్ ప్రకటన జాబితా వాయిదా పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే తొలి జాబితాలో సీనియర్లు అదీ కూడా పొత్తులు పెట్టుకున్నా కూడా ఇతర పార్టీలకు ఇవ్వని నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులే ఉంటారని చెబుతున్నారు. ప్రకటన వచ్చే వరకూ బీజేపీ నేతలకు టెన్షన్ తప్పదు. మొత్తం టిక్కెట్ల కోసం ఆరు వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు.

# పాలస్తీనాపై మారిన భారత్ వైఖరి..
# గల్ఫ్‌లో మన వాళ్లకు కష్టాలు తెస్తుందా?

- ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటించిన భారత్
- హమాస్ మిలిటెంట్ల దాడికి తీవ్ర ఖండన
- మొదట్నుంచీ ప్రత్యేక పాలస్తీనా అన్నది భారత్ విధానం
- మారిన వైఖరితో గల్ఫ్ లో భారతీయులకు ఇబ్బందికరంగా మారుతుందన్న భావన



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** ఇజ్రాయెల్ పై హమాస్ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ నెల 7న హమాస్ మిలిటెంట్లు గాజా నుంచి ఇజ్రాయెల్ పై రాకెట్లు, క్షిపణులు, సముద్ర, భూతల మార్గం ద్వారా దాడులకు దిగడం తెలిసిందే. సుమారు 500 మంది ఇజ్రాయెల్ వాసులను తొలిరోజే అంతమొందించారు. 5,000 రాకెట్లను హమాస్ మిలిటెంట్లు ప్రయోగించారు. దీంతో భారత ప్రధాని ఇజ్రాయెల్ కు సంఘీభావం తెలిపారు. నెతన్యాహు ప్రధాని మోదీకి కాల్ చేసిన సందర్భంగా ఇది చోటు చేసుకుంది. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ ఒక ట్వీట్ కూడా చేశారు. "ఇజ్రాయెల్ పై ఉగ్రవాదుల దాడి వార్తలు షాక్ కు గురి చేశాయి. అమాయకులైన బాధితులు, వారి కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాం. ఈ కష్టసమయంలో ఇజ్రాయెల్ కు భారత్ బాసటగా నిలుస్తుంది" అని ప్రధాని మోదీ ట్వీట్ లో పేర్కొన్నారు. భారత వైఖరి అరబ్ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టించినట్టు కనిపిస్తోంది. భారత్ ముందు నుంచి ప్రత్యేక పాలస్తీనాకు మద్దతు పలుకుతోంది. ఇప్పుడు ఇజ్రాయెల్ కు మద్దతు పలకడాన్ని అరబ్ ప్రపంచానికి చెందిన మేధావులు, నిపుణులు తప్పుబడుతున్నారు. ఐఐఎస్ఎస్ లో మధ్యప్రాచ్యం నిపుణుడిగా పనిచేస్తున్న హసాన్ అల్ హసాన్ దీనిపై స్పందిస్తూ.. "హమాస్ దాడి జరిగిన కొన్ని గంటల్లోనే భారత ప్రధాని పక్షపాత, స్పష్టమైన వైఖరి తీసుకున్నారు. ఇజ్రాయెల్ కు బాసటగా ట్వీట్ చేశారు" అని పేర్కొన్నారు. అరబ్ ప్రపంచానికే చెందిన పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ అబ్దుల్ ఖలీద్ అబ్దుల్లా సైతం.. భారత్ క్రమంగా ఇజ్రాయెల్ అనుకూల వైఖరికి మళ్లుతున్నట్టు పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ను పూర్తిగా గుర్తించడంతోపాటు, గాజాకు వ్యతిరేకంగా ఆ దేశానికి మద్దతు తెలుపుతున్నట్టు అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాల్లో భారతీయులు లక్షలాది మంది ఉపాధి పొందుతుండడం తెలిసిందే. దీంతో భారత్ తాజా వైఖరి అరబ్ దేశాల్లోని భారతీయులపై వివక్షకు దారితీయవచ్చనే విశ్లేషణ వినిపిస్తోంది. మతపరమైన ఉద్రిక్తతలు చోటు చేసుకోవచ్చున్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిజానికి ప్రధాని ట్వీట్ తర్వాత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి పాలస్తీనా విషయంలో భారత వైఖరిని సుస్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్ విధానం ఎంతో కాలంగా స్థిరంగానే కొనసాగుతున్నట్టు చెప్పారు. సార్వభౌమ, స్వతంత్ర, సురక్షితమైన సరిహద్దులతో, ఇజ్రాయెల్ పక్కన ప్రశాంతతతో కూడిన పాలస్తీనా ఉండాలన్నదే తమ వైఖరిగా పేర్కొన్నారు. తమ వైఖరి ఇప్పటికీ అదేనని తెలిపారు. కానీ, దీన్ని అరబ్ దేశ వాసులు పెద్దగా పరిగణనలోకి తీసుకున్నట్టు లేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నిజానికి ఏ దేశంపై అయినా ఉగ్రవాద దాడులకు వ్యతిరేకమన్నది భారత్ వైఖరిగా ఉంది. ఈ కోణంలోనే ఉగ్రదాడిని ఎదుర్కొన్న ఇజ్రాయెల్ కు సంఘీభావం ప్రకటించింది. అంతే కానీ, పాలస్తీనా ప్రత్యేక దేశం డిమాండ్ ను ఏమీ తోసిపుచ్చలేదు. మరి ఈ అంశంలో ముందుముందు ఎలాంటి పరిణామాలు జరుగుతాయో చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588